# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 228 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | బుధవారం 08 అక్టోబర్ 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 228 08-10-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-



## నారావారిపల్లెలో సీఎం చంద్రబాబు కుటుంబం...

రామ్మూర్తినాయుడుకు నివాళి 3లో..

## హిమాచల్‌లో ఘోర ప్రమాదం..

**బస్సుపై విరిగిపడిన కొండచరియలు.. 18 మంది మృతి**

హిమాచల్ ప్రదేశ్‌లోని బిలాస్‌పూర్ జిల్లాలో ప్రమాదం

ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 35 మంది ప్రయాణికులు

కొనసాగుతున్న సహాయక చర్యలు



హిమాచల్ ప్రదేశ్‌లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. బిలాస్‌పూర్ జిల్లాలో కొండచరియలు విరిగిపడటంతో ఓ టూరిస్టు బస్సు ధ్వంసమై 18 మంది దుర్మరణం చెందగా, పలువురు గాయపడ్డారు. ఈ ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో దాదాపు 35 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి, శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికి తీస్తున్నారు. హర్యానాలోని రోహ్‌తక్ నుంచి హిమాచల్ ప్రదేశ్‌లోని ఘుమర్విన్‌కు ప్రైవేటు బస్సు బయలుదేరింది. ఝుండూతా అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని బలూఘాట్ ప్రాంతానికి చేరుకున్న సమయంలో ఈ దుర్ఘటన సంభవించింది. బస్సుపై కొండచరియలు విరిగిపడటంతో వాహనం పూర్తిగా శిథిలాల కింద చిక్కుకుపోయింది. సమాచారం అందుకున్న వెంటనే సహాయక బృందాలు రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టాయి. ఈ ఘటనపై ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# విజయనగరం.. జనసంద్రం



- కన్నుల పండువగా పైడితల్లి సిరిమానోత్సవం
- అమ్మవారి రూపంలో సిరిమాను పైనుంచి పూజారి ఆశీస్సులు
- లక్షలాదిగా తరలివచ్చిన భక్తులతో కిక్కిరిసిన వీధులు
- వేడుకలో స్వల్ప అపశ్రుతి.. కూలిన రాజకీయ నేతల వేదిక
- ఎవరికీ తీవ్ర గాయాలు కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్న అధికారులు
- పట్టువస్త్రాలు సమర్పించిన దేవాదాయ శాఖ మంత్రి రాంనారాయణరెడ్డి
- ఆనం వెంట మంత్రులు అనిత, కొండపల్లి, ఎంపీ కలిశెట్టి, ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి
- అమ్మవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు





విజయనగరం, అక్టోబర్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం, విజయనగరం ఇలవేల్పు శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం మంగళవారం నాడు అత్యంత వైభవంగా, కన్నుల పండువగా జరిగింది. ఈ చారిత్రక వేడుకకు లక్షలాదిగా తరలివచ్చిన భక్తులతో విజయనగరం పట్టణం జనసంద్రంగా మారింది. భక్తి పారవశ్యంతో మార్మోగిన జయజయధ్వానాల నడుమ సిరిమాను ఊరేగింపు అంగరంగ వైభవంగా సాగింది. రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా ఒడిశా, ఛత్తీస్‌గఢ్ వంటి పొరుగు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. సిరిమాను ఉత్సవంలో ప్రధాన ఘట్టమైన ఊరేగింపులో, ఆలయ ప్రధాన పూజారి బంటుపల్లి వెంకట్రావు సిరిమానును అధిరోహించారు. అమ్మవారి ప్రతిరూపంగా ఆయన భక్తులను ఆశీర్వదించారు. చారిత్రక చదరగుడి వద్ద మొదలైన ఈ ఊరేగింపు, విజయనగరం కోట వరకు సాగింది. సిరిమానుకు ముందుగా పాలధార, తెల్ల ఏనుగు, జాలరివల, అంజలి రథం వంటివి కదులుతుండగా, భక్తుల కోలాహలం మధ్య ఉత్సవం ముందుకు సాగింది. అమ్మవారిని దర్శించుకోవడం ద్వారా తమ కోరికలు నెరవేరతాయని భక్తులు ప్రగాఢంగా

- తరువాయి 2లో..



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల అధికారి భేటీ

**హాజరైన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, ఆమ్ ఆద్మీ, మజ్లిస్ సహా వివిధ పార్టీల ప్రతినిధులు**

**పార్టీల ప్రతినిధులతో ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సమావేశం**

**ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన కొత్త సంస్కరణలతో ఉప ఎన్నికలు ఉంటాయని వెల్లడి**

హైదరాబాద్ అక్టోబర్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం ప్రకటించిన నేపథ్యంలో, ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి

- తరువాయి 2లో..

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కూటమి అభ్యర్థికే మద్దతు

### ప్రకటించిన టీడీపీ జాతీయ అధ్యక్షుడు

- తెలంగాణ టీడీపీ నేతలతో చంద్రబాబు కీలక సమావేశం... సమర్థుడికే పగ్గాలు
- ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో సమావేశం
- టీడీపీ బలోపేతంపై చంద్రబాబు ఫోకస్
- కమిటీల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్
- తెలంగాణలో పార్టీ పునర్నిర్మాణంపై ప్రధాన చర్చ
- రాష్ట్రవ్యాప్తంగా 1.78 లక్షల సభ్యత్వ నమోదు
- కమిటీల నియామకం వేగవంతం చేయాలని ఆదేశం



హైదరాబాద్ అక్టోబర్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కూటమి అభ్యర్థికే మద్దతు ఇస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు ప్రకటించారు. అమరావతిలోని ముఖ్యమంత్రి క్యాంపు

- తరువాయి 2లో..

## అక్టోబరు 10 నుంచి రచ్చబండ కార్యక్రమం : జగన్

అమరావతి అక్టోబర్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



అమరావతి : అక్టోబరు 9న నర్సీపట్నం మెడికల్ కాలేజీని వైసిపి అధినేత జగన్ సందర్శించనున్నారు. అక్టోబరు 10 నుంచి నవంబర్ 22వరకూ రచ్చబండ కార్యక్రమం చేపట్టనున్నారు. మెడికల్ కాలేజీల ప్రైవటీకరణపై కరపత్రాలు పంపిణీ చేయనున్నట్టు జగన్ చెప్పారు. కోటి సంతకాలను రచ్చబండ కార్యక్రమాల ద్వారా సేకరిస్తామని ఆయన వెల్లడించారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కనీసం ప్రతి పంచాయతీ నుంచి 500 మందితో సంతకాలు సేకరిస్తామన్నారు. మంగళవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ నేతలతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన పలు కీలక విషయాలను వెల్లడించారు. కాగా, ఈ సమావేశంలో జగన్ మాట్లాడుతూ.. 'అక్టోబరు 28న నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు ఉంటాయి. నియోజకవర్గ స్థాయిలో ఉన్న అధికారికి డిమాండ్ పత్రాలను సమర్పించాలి. జిల్లా కేంద్రాల్లో నవంబర్ 12న ర్యాలీలు జరుగుతాయి. ఒక జిల్లాలో నేను కూడా పాల్గొంటాను. నవంబర్ 23న నియోజకవర్గ కేంద్రాల నుంచి సేకరించిన సంతకాలు జిల్లా

- తరువాయి 2లో..

## పవన్ కల్యాణ్ సూచన మేరకు

**ఉప్పాడ మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి**

# కమిటీ ఏర్పాటు..

- ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చొరవతతో ప్రభుత్వ నిర్ణయం
- కమిటీ ఏర్పాటు చేస్తూ అధికారికంగా ఉత్తర్వులు జారీ
- కమిటీలో కీలక శాఖల కమిషనర్లు, జిల్లా కలెక్టర్
- మత్స్యకార ప్రతినిధులకు కూడా కమిటీలో చోటు
- సీఎం, మంత్రికి ధన్యవాదాలు తెలిపిన పవన్ కల్యాణ్



- మిగతా 2లో..



## రానున్న మూడు గంటల్లో భారీ వర్షాలు

అమరావతి అక్టోబర్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ద్రోణి ప్రభావంతో ఏపీలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. రానున్న మూడు గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. అంతేకాదు పలు జిల్లాల్లో పిడుగులు పడే అవకాశాలు ఉన్నాయని ఆయన హెచ్చరించారు. ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున చెట్ల క్రింద ఉండకూడని, ఇంట్లోనే సురక్షితంగా ఉండండని ప్రజలకు సూచించారు. వర్షాల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 9 వరకు పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముంది. విజయనగరం, విశాఖ, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లోని కొన్నిప్రాంతాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం

- తరువాయి 2లో..

**మున్సిపాల్టీల్లో ఘన,,ద్రవ వ్యర్థాలు,డ్రైనేజి,రోడ్లు,వీధి దీపాల నిర్వహణ**

# పక్కాగా చేపట్టాలి

- రెండేళ్లలో మున్సిపాల్టీల్లో 90 శాతం ఇళ్లకు తాగునీరు అందించేలా ప్రణాళికలు సిద్ధం చేసాం
- ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులను పూర్తి చేయాలి
- నిర్మాణాలు పూర్తయ్యే టిడ్కో ఇళ్లను ప్రతి శనివారం లబ్దిదారులకు కేటాయించాలి
- వచ్చే జూన్ నాటికి టిడ్కో ఇళ్ల నిర్మాణం వంద శాతం పూర్తి చేయాలి
- మున్సిపల్ కమిషనర్లతో వర్క్ షాప్ లో మంత్రి నారాయణ



అమరావతి అక్టోబర్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

పట్టణాల్లో మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని మంత్రి నారాయణ అన్నారు...ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు సకాలంలో పూర్తయ్యేలా మున్సిపల్ కమిషనర్లు చొరవ తీసుకోవాలని సూచించారు..మున్సిపల్ కమిషనర్లు,ఇంజినీర్లతో ఆ శాఖ డైరెక్టర్ కార్యాలయంలో మూడు రోజుల పాటు వర్క్ షాప్ జరుగుతుంది...ఈ వర్క్ షాప్ నకు మంత్రి నారాయణ హాజరయ్యారు...రాష్ట్రంలోని 77

- తరువాయి 2లో..

జనరల్ న్యూస్
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

## సంపాదకీయం

# ప్రాణాలు తీస్తున్న మాయదారి మందులు

ప్రాణం పోయవలసిన ఔషధాలే ప్రాణాలను బలిగొంటున్న వైచిత్రి! కల్తీ మందులు విచ్చలవిడిగా బహిరంగ మార్కెట్‌లో లభ్యం కావడమే కాదు, వైద్యులు ఇష్టారీతిన వాటిని సూచించడం ప్రాణం పోయవలసిన ఔషధాలే ప్రాణాలను బలిగొంటున్న వైచిత్రి! కల్తీ మందులు విచ్చలవిడిగా బహిరంగ మార్కెట్‌లో లభ్యం కావడమే కాదు, వైద్యులు ఇష్టారీతిన వాటిని సూచించడం లేదా ఔషధ దుకాణాల్లోని అమ్మకందారులే డాక్టర్లుగా అవతారమెత్తి, పేదప్రజలకు ఔషధాలను సూచిస్తూ వారి ప్రాణాలతో ఆటలాడుకోవడం వంటి సంఘటనలు అత్యధిక జనాభాగల ఆసియా దేశాల్లో ఎక్కువగా చోటు చేసుకుంటూ ఉంటాయి. ప్రస్తుతం నడుస్తున్నది వర్షాకాలం కావడంతో దగ్గు, జలుబు, జ్వరం వంటివి సర్వసాధారణం. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉండే చిన్నారులు ఇలాంటి వాటికి త్వరగా లోనవుతారన్నదీ అంతే నిజం. అంతమాత్రాన, దగ్గు వస్తే వాడే ఓ సిరప్ ప్రాణాంతకమవుతుందని ఎవరైనా కలగంటారా? మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలలో ఓ దగ్గు మందును వాడిన 14 మంది చిన్నారులు గంటల వ్యవధిలో దారుణమైన దుష్పరిణామాలకు లోనై మరణించడం విభ్రాంతి గొలుపుతోంది. తమిళనాడులో తయారైన సదరు దగ్గుమందులో డైఇథిలిన్ గ్లైకాల్ అనే విషపూరిత రసాయనం 48 శాతానికి పైగానే ఉందట. సాధారణంగా 0.1 శాతానికి మించకూడని ఈ రసాయనం 480 రెట్లు ఎక్కువగా ఉందంటే, ఔషధ తయారీలోనూ, ఆ మందు విక్రయానికి అనుమతి మంజూరు చేయడంలోనూ ఎంతటి నిర్లక్ష్యం చోటు చేసుకుందో అర్థం చేసుకోవచ్చు. కేంద్ర నాడీవ్యవస్థను దెబ్బతీసి, మూత్రపిండాలపై ప్రభావం చూపి, మనిషి మరణానికి కారణమయ్యే ఇంతటి విషపూరిత రసాయనాన్ని అంత ఎక్కువ మోతాదులో ఎలా వాడారన్న దానిపై నిగ్గు తేలాల్సి ఉంది.మన దేశంలో కల్తీ మందులు తయారవుతున్నాయనేది ఇప్పుడే వెలుగు చూసిన వాస్తవం కాదు. గతంలోనూ ఇలాంటి సంఘటనలు చేటు చేసుకున్న సందర్భాలు లేకపోలేదు. ఐదేళ్ల క్రితం ఉధంపూర్‌లో జరిగిన కల్తీ మందుల వినియోగం సంఘటనలో 12మంది చిన్నారులు కన్నుమూశారు. మూడేళ్ల క్రితం 2023లో మన దేశంనుంచి గాంబియాకు ఎగుమతైన ఓ దగ్గుమందును వాడిన 66 మంది పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఉదంతం అనంతరం భారత్ నుంచి ఎగుమతయ్యే దగ్గుమందులపై అప్రమత్తంగా ఉండాలంటూ ప్రపంచ ఆరోగ్య సంస్థ దేశదేశాలనూ హెచ్చరించింది. కోవిడ్ సమయంలో వంద కోట్ల వ్యాక్సీన్ డోసులను ఎగుమతి చేసి, వేనోళ్ల ప్రశంసలందుకున్న మన దేశం పరువు ప్రతిష్ఠలు ఈ సంఘటనతో తుడిచిపెట్టుకుపోయాయి. ప్రపంచానికి ఫార్మా రాజధానిగా పేరొందిన భారతదేశం వైపు అనేక దేశాలు అనుమానపు దృక్కులు సారించాయి. అయినప్పటికీ మనం గుణపాఠం నేర్వలేదనడానికి తాజా సంఘటనే ఉదాహరణ. అనర్థం జరిగాక మేలుకోవడం, హడావిడి చేయడం మన ప్రభుత్వ యంత్రాంగాలకు పరిపాటి. తాజా సంఘటన వెలుగు చూడగానే కేంద్ర ఔషధ నియంత్రణ సంస్థ రంగంలోకి దిగి, చాలా సందర్భాల్లో దగ్గు దానంతట అదే తగ్గిపోతుంది కాబట్టి రెండేళ్ల లోపు చిన్నారులకు దగ్గు, జలుబు మందులు సూచించకూడదంటూ ఆదేశాలు జారీ చేసింది. మరి, అదే నిజమైతే, ఇంతకుముందే ఇలా హెచ్చరించి ఉండవచ్చుకదా అన్న ప్రశ్నకు సమాధానం దొరకదు. చిన్నారుల మరణాలకు కారణమైన దగ్గుమందును సూచించిన వైద్యుడిని అరెస్ట్ చేసిన మధ్యప్రదేశ్ ప్రభుత్వం జరిగిన సంఘటనపై దర్యాప్తునకు ఆదేశించింది. పలు రాష్ట్రాలు సదరు దగ్గుమందును నిషేధించాయి. తమిళనాడు ప్రభుత్వం ఆ మందును తయారీ చేసిన కంపెనీ లైసెన్స్ రద్దుకు ఆదేశాలు జారీ చేసింది. ఒక్కమాటలో చెప్పాలంటే ఇవన్నీ కంటితుడుపు చర్యలే. ఔషధ దుకాణాలు, ఫార్మా కంపెనీలలో తరచూ తనిఖీలు చేపట్టి, నకిలీ, నాసిరకం మందుల తయారీదారుల భరతం పట్టవలసిన ఔషధ నియంత్రణ సంస్థలు సిబ్బంది లేమితో కునారిల్లుతున్నాయనేది చేదు నిజం. ఖాళీలను భర్తీ చేయకపోవడంతో అరకొర సిబ్బందితో ఈ సంస్థలు తమ విధ్యుక్త ధర్మాన్ని సక్రమంగా నిర్వర్తించలేకపోతున్నాయి. ఒకవైపు ఆస్పత్రులలో సౌకర్యాల లేమి, మరొకవైపు కల్తీ మందుల విజృంభణ ప్రజారోగ్యంతో చెలగాటమాడుతున్నాయి. తాజా సంఘటనలో ఇంతటి విషపూరితమైన దగ్గుమందును తయారుచేసినవారిని, దాన్ని మార్కెట్‌లో విక్రయించేందుకు అనుమతులు ఇచ్చిన అధికారులను అరెస్టు చేసి, జైలుకు పంపాలి. ఈ సంఘటనను ఒక గుణపాఠంగా తీసుకుని, దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలూ ఔషధ నియంత్రణ శాఖలను తగిన సిబ్బందితో పరిపుష్టం చేయాలి. నకిలీ మందుల తయారీ గుట్టురట్టు చేసేందుకు, వాటి విక్రయాలపై ఉక్కుపాదం మోపేందుకు దాడులను ముమ్మరం చేయాలి. కాసులకు కక్కుర్తిపడి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడేవారిని ఉపేక్షించడం ఎంతమాత్రమూ క్షంతవ్యం కాదు.

## పవన్ కల్యాణ్ సూచన మేరకు ఉప్పాడ మత్స్యకారుల
# సమస్యల పరిష్కారానికి కమిటీ ఏర్పాటు

- ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చొరవతతో ప్రభుత్వ నిర్ణయం
- కమిటీ ఏర్పాటు చేస్తూ అధికారికంగా ఉత్తర్వులు జారీ
- కమిటీలో కీలక శాఖల కమిషనర్లు, జిల్లా కలెక్టర్
- మత్స్యకార ప్రతినిధులకు కూడా కమిటీలో చోటు
- సీఎం, మంత్రికి ధన్యవాదాలు తెలిపిన పవన్ కల్యాణ్

అమరావతి అక్టోబర్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)
కాకినాడ జిల్లా ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కార దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచన మేరకు, ఈ సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించేందుకు ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తూ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కమిటీలో పలువురు కీలక అధికారులు సభ్యులుగా వ్యవహరించనున్నారు. పరిశ్రమల శాఖ, మత్స్యశాఖ కమిషనర్లతో పాటు ఏపీ కాలుష్య నియంత్రణ మండలి మెంబర్ సెక్రటరీ, కాకినాడ జిల్లా కలెక్టర్ ఇందులో ఉంటారు. స్థానిక సమస్యలపై పూర్తి అవగాహన కోసం, మత్స్యకార వర్గం నుంచి జిల్లా కలెక్టర్ నామినేట్ చేసే ప్రతినిధులకు కూడా ఈ కమిటీలో స్థానం కల్పించారు. ఉప్పాడ మత్స్యకారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు త్వరితగతిన శాశ్వత పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో ఈ కమిటీ పనిచేయనుంది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు. మత్స్యకారుల సమస్యలపై తాను చేసిన సూచనకు తక్షణమే స్పందించి కమిటీ ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, మత్స్యశాఖ మంత్రి అచ్చెన్నాయుడులకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ నిర్ణయంతో ఉప్పాడ మత్స్యకారుల సమస్యలకు త్వరలోనే ఒక పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## తెలుగు రాష్ట్రాల్లో పలుచోట్ల ఐటీ సోదాలు



హైదరాబాద్ అక్టోబర్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)
తెలుగు రాష్ట్రాల్లో పలుచోట్ల ఐటీ సోదాలు జరుగుతున్నాయి. ఏపీ, తెలంగాణలోని 25 చోట్ల అధికారులు తనిఖీలు చేపట్టారు. రూ.300కోట్ల దాల్ ట్రేడ్ కేసులో హైదరాబాద్, గుంటూరు, విజయవాడ, కర్నూలు, విశాఖపట్నం ప్రాంతాల్లో సోదాలు కొనసాగుతున్నాయి. ఏపీలో గత ప్రభుత్వ హయాంలో పలు ట్రేడింగ్ కంపెనీలు భారీగా నగదు లావాదేవీలు జరిపినట్లు అధికారులు చెబుతున్నారు. 2024 ఎన్నికల సమయంలోనూ భారీగా నగదు విత్‌డ్రా చేసినట్లు ఐటీ శాఖ గుర్తించింది. పలు ట్రేడింగ్ కంపెనీలు పౌరసరఫరాల శాఖ నుంచి అనుమతులు పొంది పప్పు దినుసులు సరఫరా చేయకపోయినట్లు ఆరోపణలు ఉన్నాయి. గతంలోనూ విశాఖపట్నంలో హిందుస్థాన్ ట్రేడర్స్, కర్నూలుల వీకేర్ గ్రూప్‌లో సోదాలు జరిగాయి.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో
# కూటమి అభ్యర్థికే మద్దతు

కార్యాలయంలో మంగళవారం తెలంగాణకు చెందిన పలువురు సీనియర్ టీడీపీ నేతలు చంద్రబాబుతో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ప్రధానంగా తెలంగాణ టీడీపీకి కొత్త అధ్యక్షుడిని నియమించడం, రాష్ట్ర, మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేయడం వంటి సంస్థాగత అంశాలపై చర్చించారు. చంద్రబాబు నిర్ణయంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థికి గానీ, దివంగత నేత మాగంటి గోపీనాథ్ భార్య బీఆర్ఎస్ అభ్యర్థి సునీతకు మద్దతు ఇస్తారన్న ప్రచారానికి తెరదించినట్లయింది. కూటమి తరపున పోటీ చేసే అభ్యర్థి అంటే బీజేపీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని నేతలకు దిశా నిర్దేశం చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు చాలా కాలం తర్వాత తెలంగాణ పార్టీ వ్యవహారాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. తెలంగాణలో పార్టీకి మళ్లీ పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యంగా ఆయన కీలక నేతలతో సమావేశమయ్యారు. సంస్థాగత నిర్మాణంపై దృష్టి పెట్టి, క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకలాపాలను ముమ్మరం చేయాలంటూ తెలంగాణ టీడీపీ నేతలకు దిశానిర్దేశం చేశారు. ఇప్పటికే మండల అధ్యక్షుల నియామకానికి సంబంధించిన కసరత్తు పూర్తయిందని, దానిని వెంటనే పూర్తి చేయాలని నేతలు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా, తెలంగాణలో పార్టీకి 1.78 లక్షల సభ్యత్వ నమోదు పూర్తయినట్లు నేతలు చంద్రబాబుకు వివరించారు. గ్రామ స్థాయి నుంచి కార్యకర్తలు ఉత్సాహంగా ఉన్నారని, సరైన నాయకత్వం అందిస్తే పార్టీని మళ్లీ క్రియాశీలంగా మార్చవచ్చని వారు ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర అధ్యక్షుడి నియామకం ఆలస్యమైతే, తాత్కాలికంగా ముఖ్య నేతలతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని కూడా వారు సూచించారు. నేతల అభిప్రాయాలను పూర్తిగా విన్న చంద్రబాబు, పార్టీ బలోపేతంలో భాగంగా రెండు మూడు రోజుల్లో 638 మండల కమిటీలు, డివిజన్ కమిటీల నియామకం పూర్తి చేయాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. వీలైనంత త్వరగా కమిటీల నియామకం పూర్తి చేసి, పార్టీ కార్యకలాపాలను ముమ్మరం చేయాలని దిశానిర్దేశం చేశారు. పార్టీని సమర్థవంతంగా నడిపించగల నాయకుడికే రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తామని ఆయన స్పష్టమైన సందేశం ఇచ్చారు. సుదీర్ఘ విరామం తర్వాత తెలంగాణ నేతలతో చంద్రబాబు సమావేశం కావడం పార్టీ వర్గాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ సమావేశంలో పార్టీ నేతలు బక్కని నర్సింహులు, అరవింద్ కుమార్ గౌడ్, కంభంపాటి రామ్మోహన్, నన్నూరి నర్సిరెడ్డి, బంటు వెంకటేశ్వర్లు, నందమూరి సుహాసిని, ఆశోక్ గౌడ్, జోత్స్న, వాసిరెడ్డి రామనాథం, పొగాకు జైరామ్ తో పాటు పలువురు హాజరయ్యారు.

**నేడు బీజేపీ అభ్యర్థి వెల్లడి**

జూబ్లీహిల్స్ బీజేపీ అభ్యర్థి కోసం రూపొందించిన జాబితాను అధిష్ఠానానికి తెలంగాణ పార్టీ అధ్యక్షుడు రామ్‌చందర్ రావు పంపించారని సమాచారం. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేయడానికి సుమారు 40 మంది ముందుకు రాగా, 25 మంది జాబితాను అధిష్ఠానానికి పంపించారని తెలిసింది. 24 గంటల్లో బీజేపీ అభ్యర్థి పేరు వెల్లడిస్తారని సమాచారం.

**ఊహాగానాలకు తెరదించిన బాబు**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల విషయంలో ఊహాగానాలకు తెలుగుదేశం అధినేత, ఏపీ సీఎం చంద్రబాబునాయుడు తెరదించారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ తొలుత తెలుగుదేశం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. ఆ తర్వాత బీఆర్ఎస్‌లో చేరారు. మాగంటి గోపినాథ్ భార్య సునీత బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.
మాగంటి గోపినాథ్ కుటుంబంతో చంద్రబాబు నాయుడు కుటుంబానికి సన్నిహిత సంబంధం ఉంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా అనేక ఏళ్లు తెలుగుదేశంలో కొనసాగారు. చంద్రబాబు నాయుడు సన్నిహితులు కూడా. ఈ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థికి గానీ, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకు గానీ మద్దతు ఇస్తారని ప్రచారం జరిగింది. చంద్రబాబునాయుడు ప్రకటనతో ప్రచారానికి తెరపడింది.

## విజయనగరం.. జనసంద్రం

విశ్వసిస్తారు. ఈ వేడుకను తిలకించేందుకు ఆలయ వంశపారంపర్య ధర్మకర్త అశోక్ గజపతిరాజు కూడా హాజరయ్యారు. మధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభం కావాల్సిన ఈ ఉత్సవం వర్షం కారణంగా ఆలస్యంగా 4.15 గంటలకు ప్రారంభమైంది. అమ్మవారికి ప్రతిరూపంగా భావించే పూజారి బంటుపల్లి వెంకటరావు సిరిమానును అధిరోహించారు. సిరిమానుకు ముందు భాగంలో సంప్రదాయంగా పాలధార, అంజలి రథం, తెల్ల ఏనుగు, జాలరి వల సాగాయి. సిరిమాను అమ్మవారి ఆలయం నుంచి కోట గుమ్మం వరకు మూడుసార్లు ఊరేగింది. సిరిమానోత్సవాన్ని తిలకించేందుకు జిల్లా నలుమూలలతోపాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది తరలివచ్చారు. అంతకుముందు పైడితల్లి అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున దేవాదాయ శాఖ మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి పట్టువస్త్రాలను, రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత ఘటాలు సమర్పించారు. ఆలయ అనువంశిక ధర్మకర్త, గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజు, ఆయన కుమార్తె, ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు%ొా% అమ్మవారిని దర్శించుకొని పట్టు వస్త్రాలు సమర్పించారు. సిరిమానోత్సవాన్ని పలువురు ప్రముఖులు ప్రత్యక్షంగా తిలకించారు. కోట బురుజుపైనుంచి పూసపాటి అశోక్ గజపతిరాజు, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వంగలపూడి అనిత, జిల్లాకు చెందిన రాష్ట్ర ఎంఎస్ఎంఇ, సెర్ప్, ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, స్థానిక ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు, బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయణ, మార్కెఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు తదితరులు సందర్శించారు.

**స్వల్ప అపశ్రుతి.. కూలిన బొత్స కుటుంబం కూర్చున్న వేదిక**

ఈ వైభవమంతా ఒకవైపు సాగుతుండగా, ఉత్సవంలో స్వల్ప అపశ్రుతి చోటుచేసుకుంది. శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ దంపతులు, మాజీ ఎంపీ బెల్లం చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే అప్పల నరసయ్య వంటి పలువురు ప్రముఖులు ఆసీనులైన వేదిక ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ ఘటనతో అక్కడ కాసేపు గందరగోళం నెలకొంది. అయితే, ఎవరికీ తీవ్రమైన గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనలో బందోబస్తు విధుల్లో ఉన్న విజయనగరం గ్రామీణ సీఐ అశోక్‌కు స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే అధికారులు పరిస్థితిని అదుపులోకి తేవడంతో ఉత్సవం ప్రశాంతంగా కొనసాగింది.

**అంతకుముందు తొలేళ్ల వేడుక**

సిరిమానోత్సవానికి ముందు సోమవారం 'తొలేళ్లు' ఉత్సవాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఇందులో భాగంగా, ఆలయ ధర్మకర్తలైన పూసపాటి అశోక్ గజపతిరాజు కుటుంబ సభ్యులు తమ పుట్టింటి ఆడపడుచు అయిన అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. తొలేళ్ల సందర్భంగా అర్ధరాత్రి పూజారి వెంకట్రావు రైతులకు విత్తనాలను ప్రసాదంగా అందిస్తారు. ఆ విత్తనాలను పొలాల్లో చల్లిన తర్వాతే వ్యవసాయ పనులు ప్రారంభిస్తామని రైతులు నమ్ముతారు. ఈ వేడుకలో విజయనగరం ఎంపీ అప్పలనాయుడు, ఎమ్మెల్యే అతిధి వంటి ప్రజాప్రతినిధులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 14వ తేదీన పెదచెరువులో తెప్పోత్సవం జరగనుంది.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. రాజకీయ పార్టీల ప్రతినిధులతో
# ఎన్నికల అధికారి భేటీ

వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సమావేశానికి కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, ఆమ్ ఆద్మీ పార్టీ, మజ్లిస్ సహా పలు పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు. రానున్న ఉప ఎన్నికలు కేంద్ర ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన నూతన సంస్కరణలతో నిర్వహించనున్నట్లు సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సంస్కరణలు బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో, అలాగే దేశవ్యాప్తంగా జరగనున్న 8 అసెంబ్లీ నియోజకవర్గాల ఉప ఎన్నికల్లో అమల్లోకి వస్తాయని ఆయన తెలిపారు. అన్ని పార్టీలు సహకరించాలని, మార్గదర్శకాలను పాటించాలని సూచించారు.

## అక్టోబరు 10 నుంచి రచ్చబండ కార్యక్రమం : జగన్

కేంద్రానికి చేరుకుంటాయి. నవంబర్ 24న సేకరించిన సంతకాలతో కూడిన వాహనాలను జిల్లా కేంద్రంలో జెండా ఊపి విజయవాడకు తరలిస్తారు. సేకరించిన ఈ సంతకాలు గవర్నర్ గారికి అప్పగించే కార్యక్రమం తదుపరి జరుగుతుంది' అని వైఎస్ జగన్ తెలిపారు. వైసిపి హయాంలో విద్యార్థుల డ్రాపౌట్లు లేవు. కూటమి పాలనలో ప్రభుత్వ స్కూళ్లలో ఐదు లక్షల మంది విద్యార్థులు తగ్గిపోయారు. రైతులు ఎరువుల కోసం రోడ్డెక్కుతున్నారు. ఎరువుల పంపిణీలో కూడా స్కాంలు జరుగుతున్నాయి. దళారీలతో చేతులు కలిపారు. ప్రజారోగ్య వ్యవస్థను పూర్తిగా దెబ్బతీశారు. పేదలను ఇంకా అన్యాయం చేస్తున్నారు. వారిని మరింత పేదరికంలోని నెడుతున్నారు అని జగన్ మండిపడ్డారు. భవిష్యత్తులో కూడా ఉచితంగా నాణ్యమైన వైద్యం అందనీయకుండా కూటమి ప్రభుత్వం చేస్తున్నదని విమర్శించారు. ప్రతి జిల్లాల్లో గవర్నమెంటు కాలేజీ ఉండాలన్న సంకల్పంతో వైసిపి హయాంలో 17 మెడికల్ కాలేజీలు పెట్టాం. ప్రభుత్వం స్కూళ్లు, ఆస్పత్రులు, బస్సులు ఎందుకు నడుపుతుంది?. అలా చేయకపోతే ప్రైవేటు వాళ్లు ప్రజలను దోచుకుంటారు. ఇవి నడపకపోతే ప్రజలు తీవ్రంగా నష్టపోతారు. ఈ విషయాన్ని ప్రజలకు బాగా అర్థమయ్యేలా చెప్పాలి అని జగన్ సూచించారు. అమరావతికి 50వేల ఎకరాలు సరిపోవని, మరో 50వేల ఎకరాలు సిఎం చంద్రబాబు సేకరిస్తున్నారు. మొదటి 50 వేల ఎకరాలకే మౌలిక సదుపాయాల కోసం రూ.1లక్ష కోట్లు ఖర్చు అవుతుందని చంద్రబాబు చెప్పారు. ఇప్పుడు కేవలం మౌలిక సదుపాయాలకే రూ. 2 లక్షల కోట్లు అవుతుందని చెప్తున్నారు. అలాంటి లక్షల మందికి, కోట్ల మందికి వైద్యం అందించి, చిరస్థాయిగా నిలబడే ఆస్తులైన మెడికల్ కాలేజీలను అప్పనంగా అమ్మేస్తున్నారు?. ఐదేళ్లలో రూ.5వేల కోట్లు పెట్టలేరా?. ఇవన్నీ ప్రజల్లోకి తీసుకెళ్లాలి, ప్రజల్లో చైతన్యం చేయాల్సిన అవసరం ఉంది' అని నేతలను ఉద్దేశించి జగన్ అన్నారు.

## రానున్న మూడు గంటల్లో భారీ వర్షాలు

ఉంది. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ ఈ జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించింది. ఇక శ్రీకాకుళం, మన్యం, అల్లూరి, నెల్లూరు జిల్లాల్లోని కొన్నిప్రాంతాల్లో పిడుగులతో పడే అవకాశం ఉంది. అందుకే ఈ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ను ప్రకటించింది. పల్నాడు, ప్రకాశం, నంద్యాల జిల్లాల్లోని కొన్నిప్రాంతాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు పడనున్నాయి. వీటికి ఎల్లో అలర్ట్ ప్రకటించారు.

## మున్సిపాల్టీల్లో ఘన, ధ్రవ వ్యర్థాలు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాల నిర్వహణ పక్కాగా చేపట్టాలి

మున్సిపాల్టీల కమిషనర్లు,ఇంజినీర్లతో మూడు రోజుల పాటు వేర్వేరుగా వర్క్ షాప్ జరగనుంది..మొదటి రోజు వర్క్ షాప్ నకు 29 మున్సిపాల్టీల నుంచి అధికారులు హాజరయ్యారు...పట్టణాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఈ వర్క్ షాప్ లో ప్రధానంగా చర్చించారు.2029 లోగా పూర్తి చేయాల్సిన అభివృద్ధి ప్రాజెక్ట్ లపై అధికారులకు పలు సూచనలు చేసారు..ఆ తర్వాత పట్టణాభివృద్ధిపై అధికారులకు మంత్రి నారాయణ దిశానిర్దేశం చేసారు. మున్సిపాల్లీల్లో ఘన,ద్రవ వ్యర్థాల నిర్వహణ,డ్రైనేజి,రోడ్లు,వీధి దీపాల నిర్వహణ పక్కాగా చేపట్టాలని మంత్రి అధికారులకు సూచించారు.రాష్ట్రంలో పేరుకుపోయిన లెగసీ వేస్ట్ 85 లక్షల మెట్రిక్ టన్నులు ఇప్పటికే తొలగించగా....మరో 20 లక్షల టన్నుల లెగసీ వేస్ట్ ను డిసెంబర్ నెలాఖరుకు తొలగిస్తామన్నారు...జనవరి నుంచి ఘన వ్యర్థాలు పూర్తిగా ప్రాసెస్ చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు...అలాగే ప్రస్తుతం ఉన్న రెండు వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ల లకు అదనంగా కొత్తగా మరో 6 ప్లాంట్లను ఏర్పాటుచేస్తున్నామని...ఇవన్నీ పూర్తయితే రాష్ట్రంలోని మున్సిపాల్టీలు డంపింగ్ యార్డ్ రహితంగా మారతాయన్నారు. మరోవైపు ద్రవ వ్యర్థాల నిర్వహణ అత్యంత కీలకం అన్న మంత్రి నారాయణ....ప్రతిరోజూ ఇళ్లలో ఉపయోగించిన నీటితో పాటు వర్షపు నీరు కోసం కాలువల నిర్మాణం చేపడుతున్నామన్నారు...అమృత్ పథకం 2 ద్వారా మున్సిపాల్టీల్లో రాబోయే రెండేళ్లలో 90 శాతం ఇళ్లకు తాగునీరు అందించేలా ముందుకెళు_న్నామన్నారు..ఇక డ్రైనేజిలు,రోడ్లు,వీధి దీపాల కోసం వివిధ పథకాల నిధులతో పాటు మున్సిపాల్టీల నిధులు వినియోగించాల్సి ఉందన్నారు.ప్రాధాన్యతా క్రమంలో ఈ అభివృద్ధి పనులను పూర్తి చేయాలి..అమృత్,ఆసియన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఇన్వెస్ట్ మెంట్ బ్యాంక్(%ూ××దీ%),అర్బన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్(%ఖ×ణఖీ%) నిధుల ద్వారా డ్రింకింగ్ వాటర్,డ్రైనేజి నిర్మాణాలు చేపడుతున్నామని తెలిపారు..
మరోవైపు మున్సిపాల్టీల్లో టిడ్కో ఇళ్ల నిర్మాణం,ప్రస్తుత పరిస్థితిపైనా అధికారులకు పలు సూచనలు చేసారు...నిర్మాణాలు పూర్తవుతున్న ఇళ్లను ప్రతి శనివారం లబ్దిదారులకు కేటాయించాలని ఆదేశించారు...వచ్చే జూన్ నాటికి టిడ్కో ఇళ్ల నిర్మాణం వంద శాతం పూర్తి చేయాలని సూచించారు..బుధవారం,గురువారం మరికొన్ని మున్సిపాల్టీల అధికారులతో జరిగే వర్క్ షాప్ లోనూ మంత్రి నారాయణ పాల్గోనున్నారు.ఈ వర్క్ షాప్ లో మున్సిపల్ శాఖ డైరెక్టర్ సంపత్ కుమార్,టిడ్కో ఎండీ సునీల్ కుమార్ రెడ్డి,ప్రజారోగ్య విభాగం ఇంజినీర్ ఇన్ చీఫ్ ప్రభాకర రావు పాల్గొన్నారు.






# నారావారిపల్లెలో సీఎం చంద్రబాబు కుటుంబం...

## రామ్మూర్తి నాయుడుకు నివాళి





**స్వగ్రామం నారావారిపల్లెకు సీఎం చంద్రబాబు కుటుంబం**

**నారా రామ్మూర్తినాయుడు ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న వైనం**

**నటుడు నారా రోహిత్ చేతుల మీదుగా జరిగిన కార్యక్రమాలు**

**స్మృతివనం వద్ద రామ్మూర్తినాయుడుకు నివాళులర్పించిన కుటుంబ సభ్యులు**

**ఫొటోలను సోషల్ మీడియాలో పంచుకున్న మంత్రి నారా లోకేశ్**


కుప్పం, అక్టోబర్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన కుటుంబ సభ్యులు తమ స్వగ్రామం నారావారిపల్లెను సందర్శించారు. కుటుంబపరమైన ఒక ముఖ్యమైన కార్యక్రమంలో పాల్గొనేందుకు వారు గ్రామానికి విచ్చేశారు. చంద్రబాబు సోదరుడు నారా రామ్మూర్తినాయుడు ప్రథమ వర్ధంతి సందర్భంగా నేడు సంవత్సరీకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబుతో పాటు ఆయన అర్ధాంగి నారా భువనేశ్వరి, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. నారావారిపల్లెలోని వారి నివాసంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో రామ్మూర్తినాయుడు తనయుడు, నటుడు నారా రోహిత్ సంవత్సరీకం క్రతువు నిర్వహించారు. అనంతరం కుటుంబ సభ్యులందరూ కలిసి రామ్మూర్తినాయుడు స్మృతివనం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన స్మృతులను గుర్తుచేసుకుని పుష్పాంజలి అర్పించారు. ఈ కుటుంబ కార్యక్రమానికి సంబంధించిన పలు ఫొటోలను మంత్రి నారా లోకేశ్ తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకున్నారు. చంద్రబాబు, లోకేశ్, భువనేశ్వరి, నారా రోహిత్‌తో పాటు ఇతర బంధువులు కూడా ఈ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.









# వాల్మీకులను ఎస్‌టిలో చేరుస్తాం

**రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**కర్నూలులో ఘనంగా వాల్మీకి జయంతి రాష్ట్రస్థాయి వేడుకలు**



కర్నూలు, అక్టోబర్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. మహర్షి వాల్మీకి జయంతి రాష్ట్రస్థాయి వేడుకలను మంగళవారం కర్నూలు కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు పూలమాల వేసి, జ్యోతి ప్రజల్వన చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి ఎస్.సవిత మాట్లాడుతూ రాష్ట్రంలో మరిన్ని బిసి గురుకుల పాఠశాలల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బిసి విద్యార్థులకు ఉన్నత విద్య కోసం పావలా వడ్డీకే విద్యా రుణాలు అందజేయనున్నట్లు వెల్లడించారు. మంత్రి టిజి భరత్ మాట్లాడుతూ వాల్మీకి భవన్‌కు టిజివి సంస్థ నుండి ఒక కోటి రూపాయలు విరాళంగా ఇచ్చేందుకు కృషి చేస్తానన్నారు. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌లో పది వేల కోట్ల రూపాయలతో పెట్టుబడులు పెట్టడానికి పరిశ్రమలు వస్తున్నాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎ.సిరి మాట్లాడుతూ జిల్లాల్లోని పశ్చిమ ప్రాంతంలో అక్షరాస్యత శాతం పెంచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. వసతి గృహాలకు మరమ్మతులు చేసేందుకు ఎస్టిమేట్ సిద్ధం చేసి మంత్రులకు సమర్పిస్తామన్నారు. ఎంపిలు బస్తిపాటి నాగరాజు, అంబికా, లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు గౌరు చరిత రెడ్డి, పార్థసారథి, గుమ్మనూరు జయరాం, ఎమ్మెల్సీ బిటి నాయుడు, వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ మాట్లాడారు. ఆర్‌టిసి రీజినల్ చైర్మన్ పూల నాగరాజు, కురువ కార్పొరేషన్ స్టేట్ చైర్మన్ దేవేంద్రప్ప, బొందిల్ల కార్పొరేషన్ చైర్మన్ విక్రమ్ సింగ్, టిడిపి మంత్రాలయం ఇన్‌ఛార్జి రాఘవేంద్ర రెడ్డి, బిసి సంక్షేమ శాఖ అదనపు డైరెక్టర్ చంద్రశేఖర్ రాజు, బిసి సంక్షేమ అధికారి ప్రసూన, వాల్మీకి సంఘం నాయకులు, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

# జగన్ రోడ్డు ప్రయాణానికి బ్రేక్..

- హెలికాప్టర్‌కు మాత్రమే అనుమతి!
- ఈనెల 9న అనకాపల్లి జిల్లాలో వైఎస్ జగన్ పర్యటన
- మాకవరపాలెంకు రోడ్డు మార్గంలో వచ్చేందుకు అనుమతి నిరాకరణ
- తమిళనాడులో తొక్కిసలాట ఘటనను ప్రస్తావించిన అధికారులు



అమరావతి, అక్టోబర్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

వైసీపీ అధినేత జగన్ అనకాపల్లి జిల్లా పర్యటనకు సంబంధించి పోలీసులు కీలక సూచనలు చేశారు. ప్రజాభద్రత, ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఆయన రోడ్డు మార్గంలో ప్రయాణించేందుకు అనుమతి నిరాకరించారు. కేవలం హెలికాప్టర్‌లో మాత్రమే పర్యటనకు రావాలని స్పష్టం చేశారు. వివరాల్లోకి వెళితే, జగన్ ఈ నెల 9వ తేదీన అనకాపల్లి జిల్లాలోని మాకవరపాలెంలో పర్యటించాల్సి ఉంది. ఈ పర్యటన కోసం విశాఖపట్నం విమానాశ్రయం నుంచి మాకవరపాలెం వరకు సుమారు 63 కిలోమీటర్ల మేర రోడ్డు మార్గంలో ప్రయాణించేందుకు వైసీపీ నేతలు పోలీసుల అనుమతి కోరారు. అయితే ఈ దరఖాస్తును జిల్లా పోలీసులు తిరస్కరించారు. ఈ విషయంపై అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ కుమార్ మీడియాకు వివరణ ఇచ్చారు. జగన్ రోడ్డు ప్రయాణ మార్గంలోని ప్రధాన కూడళ్ల వద్ద భారీగా జనసమీకరణ చేసి, ప్రదర్శనలు నిర్వహించే అవకాశం ఉన్నట్లు తమకు సమాచారం అందిందని ఆయన తెలిపారు. ఇటీవల తమిళనాడులో నటుడు విజయ్ నిర్వహించిన సభలో తొక్కిసలాట జరిగిందని, అలాంటి అవాంఛనీయ ఘటనలు పునరావృతం కాకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూసే బాధ్యత తమపై ఉందని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కారణాల వల్లే రోడ్డు మార్గంలో ప్రయాణానికి అనుమతి ఇవ్వలేదని, అందుకు ప్రత్యామ్నాయంగా హెలికాప్టర్‌లో మాకవరపాలెం చేరుకోవాలని సూచించినట్లు ఆయన వెల్లడించారు. ఈ మేరకు జగన్ హెలికాప్టర్ పర్యటనకు అవసరమైన అనుమతులు మంజూరు చేసినట్లు తుహిన్ కుమార్ స్పష్టం చేశారు.

## విశాఖలో జగన్ పర్యటనకు అనుమతి లేదు...

**ఆ రోజు క్రికెట్ మ్యాచ్ ఉంది: సీపీ శంఖబ్రత బాగ్చి**

అమరావతి, అక్టోబర్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

వైసీపీ అధినేత జగన్ విశాఖపట్నం పర్యటనకు పోలీసులు అనుమతి నిరాకరించారు. ఈ నెల 9వ తేదీన జగన్ నగర పర్యటనకు రావాల్సి ఉండగా, భద్రతా కారణాల రీత్యా అనుమతి ఇవ్వలేమని నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి మంగళవారం స్పష్టం చేశారు. జగన్ రోడ్డు మార్గంలో మాకవరపాలెం వెళ్లాలని తొలుత ప్రణాళిక వేసుకున్నట్లు వైసీపీ నేతలు పోలీసులకు సమాచారం అందించారు. అయితే, సరిగ్గా అదే రోజు (అక్టోబర్ 9న) విశాఖలో మహిళల ప్రపంచ కప్ క్రికెట్ మ్యాచ్ జరగనుందని సీపీ వివరించారు. ఈ అంతర్జాతీయ మ్యాచ్‌కు ప్రేక్షకులు భారీ సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉందని, వారి భద్రత కోసం పెద్ద ఎత్తున పోలీసు బలగాలను బందోబస్తుకు కేటాయించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో, జగన్ పర్యటనకు అదనపు భద్రత కల్పించడం కష్టమవుతుందని అధికారులు పేర్కొన్నారు. అంతేకాకుండా, జగన్ పర్యటన సందర్భంగా వైసీపీ శ్రేణులు ర్యాలీగా తరలివస్తే నగరంలో ట్రాఫిక్ పూర్తిగా స్తంభించిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల దృష్ట్యా జగన్ పర్యటనకు అనుమతి ఇవ్వలేమని నిర్ణయించుకున్నట్లు సీపీ శంఖబ్రత బాగ్చి వెల్లడించారు. ఈ నిర్ణయాన్ని వైసీపీ నేతలకు అధికారికంగా లేఖ ద్వారా తెలియజేస్తున్నట్లు ఆయన మీడియాకు తెలిపారు. జగన్ ఈ నెల 9న అనకాపల్లి మాకవరపాలెం వద్ద మెడికల్ కాలేజీని సందర్శించాల్సి ఉంది.



అయితే ఈ పర్యటనకు రోడ్డు మార్గంలో అనుమతి ఇవ్వలేమని, జగన్ హెలికాప్టర్ లో వెళ్లాలని జిల్లా ఎస్పీ తుహిన్ కుమార్ ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ పర్యటన కోసం జగన్ విశాఖ విమానాశ్రయంలో దిగి అక్కడ్నించి రోడ్డు మార్గంలో మాకవరపాలెం వెళ్లాలని షెడ్యూల్ రూపొందించుకున్నారు. ఈ నేపథ్యంలో, విశాఖ వచ్చేందుకు అనుమతి ఇవ్వలేమని సీపీ శంఖబ్రత బాగ్చి స్పష్టం చేయడం పట్ల రాజకీయ విమర్శలకు దారితీసే అవకాశం కనిపిస్తోంది.

తెలుగురాష్ట్రం దినపత్రిక

## 13న ఐటీడీఏ ధర్నా విజవంతం చేయండి -మినప నాగేశ్వరరావు



**కూనవరం, అక్టోబర్ 7 (తెలుగురాష్ట్రం విలేఖరి):** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జీవో నెంబర్ 03ను పునర్ప్రారంభించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరకు సభలో చెప్పిన మాట నిలబెట్టుకొవాలని ఆదివాసీ డిఏస్సీ నిరుద్యోగుల అభ్యర్థులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. కోతులగుట్టలో నిరుద్యోగులు, డిఏస్సీ అభ్యర్థుల సమావేశంలో చిచ్చడి రాము అధ్యక్షతన జరిగిన సమావేశంలో మినప నాగేశ్వరరావు మాట్లాడుతూ సుప్రీంకోర్టు 2020లో జీవో 3ను కొట్టియడం వలన మా ఆదివాసులకు అప్పటి నుంచి ఇప్పటి దాక ఒక్కరికి ఉద్యోగం రాక యువత చెడు మార్గాలను ఎంచుకుని నక్సలిజం, దొంగతనం, చెడు వ్యసనాలకు లోనాయి చదువుకు దూరమైయ్యి అనేక మంది యువకుల జీవితాలను నాశనం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి జీవోను పునర్ ప్రారంభించి చట్టభద్దత కల్పించాలని లేకుంటే త్వరలోనే రాష్ట్రంలోని అన్ని ఐటీడీఏలను ముట్టడి కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు. అలాగే ఆదివాసులు అందరు ఐక్యతతో పోరాటాలకు ముందుకు రావాలని, మన చట్టాలను జీవోలను కాపాడాలని, ఏజెన్సీకి స్పెషల్ డిఎస్సిని ప్రకటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్సి అభ్యర్థులు పునేం వెంకటలక్ష్మి, పద్దం మహేష్, చిచ్చడి లాలూబాబు, చిచ్చడి సున్నం సాయి, నిరుద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం, అక్టోబర్ 7(తెలుగురాష్ట్రం ప్రతినిధి):** జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మంగళవారం మధ్యాహ్నం సమయంలో జి అండ్ టి రోడ్డులోని ప్రభుత్వ సాధారణ ఆస్పత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవల నాణ్యతపై కలెక్టర్ ఆరా తీశారు. పలు వార్డులు, పరికరాలు, రికార్డులు పరిశీలించారు. మందుల నిల్వలు, పరీక్షల నిర్వహణ, అవుట్ పేషెంట్ రిజిస్ట్రేషన్ విధానాలపై వివరాలు తెలుసుకున్నారు. రోగులకు అందిస్తున్న సేవలపై సవివరంగా చర్చించి, ఎటువంటి రాజీ లేకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలంటూ కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. రోగులు వైద్య పరీక్షల కోసం బయటకు వెళ్లే పరిస్థితి లేకుండా అన్ని సౌకర్యాలు ఆస్పత్రిలోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఖాళీగా ఉన్న వైద్యాధికారుల పోస్టులను త్వరలోనే భర్తీ చేస్తామని తెలిపారు. ఆస్పత్రి ప్రాంగణంలో పరిశుభ్రతను మెరుగుపరచాలని, రోజువారీ పరిశీలనతో పారిశుద్ధ్యంపై నిరంతర పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రికి కావలసిన సౌకర్యాలు, మౌలిక వసతులు కల్పన పై తగిన ప్రతిపాదనలు సిద్ధం చెయ్యాలని ఆదేశించారు. అనంతరం జి జి ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న భవనాల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ తనిఖీలో జిజీహెచ్ ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ బి. సౌభాగ్యలక్ష్మి, జిజీహెచ్ స్పెషల్ ఆఫీసర్ ఎస్. భాస్కర్ రెడ్డి, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కొమరం భీమ్ ఆశయ సాధనకై ఉద్యమించాలి



**కూనవరం, అక్టోబర్7(తెలుగు రాష్ట్రం విలేకరి):** కొమరం భీం ఆశయ సాధనకై నేటి ఆదివాసి యువతరం ఉద్యమించాలని, హక్కుల కోసం పోరాడకపోతే ఆ మహనీయుల త్యాగాలకు విలువ ఉండదని, ఈ సమాజం నిన్ను ప్రతిరోజు అణచివేస్తూనే ఉంటుందని ఆదివాసీ ఉద్యమాలకు ప్రతి ఒక్కరు కదిలి రావాలని ఆదివాసి జెఏసి రాష్ట్ర కార్యదర్శి కుంజా అనిల్ పిలుపునిచ్చారు. కొమరం భీమ్ 85వ వర్ధంతి సందర్భంగా స్థానిక కూనవరం మండలం కోతులగుట్ట గ్రామంలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సోడే ముత్తయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుష్టి జోగారావు మాట్లాడుతూ.. 15 ఏళ్ల వయసులోనే అటవీ సిబ్బంది చేసిన దాడిలో తండ్రి మరణించగా కొమరం భీం కుటుంబం కరిమెర ప్రాంతంలోని సర్దార్ పూర్ కు వలస వెళ్లిందని, అక్కడ నుంచే కొమరం భీమ్ నిజం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక బెబ్బులిలా పోరాడాడని, అతను అడవిని జీవన ఉపాధిగా మలుచుకుని, నిజం నవాబ్ సైనికులకు వ్యతిరేకంగా ఆయుధాలు సేకరించి, ఆసఫ్ జహీ రాజవాసం కు వ్యతిరేకంగా పోరాడాడని అన్నారు. అలాగే నిజాం ప్రభుత్వం పశువుల కాపర్లపై విధించిన సుంకాలు వ్యతిరేకంగా పోరాడాడని తెలిపారు. అదే విదంగా జల్ జంగిల్ జమీన్ నినాదంతో అందరిని ఐక్యం చేస్తూ పోరాటాన్ని సాగించాడని, ఈ పోరాటపటిమ ప్రతి ఆదివాసి అలవర్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ డివిజన్ నాయకులు మదల చంటి, ఆదివాసీ ఉపాధ్యాయులు చిచ్చడి బాబురావు, చిచ్చడి అప్పారావు, చిచ్చడి చంద్రరావు, సీత, రాధా, కట్టం రమేష్, సోడే అర్జున్, బేతి ముత్తయ్య, కరక అర్జున్, కుడియం కామరాజు తదితరులు పాల్గొన్నారు.

## బురదగా మారిన రోడ్డు

### ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు



**పి.గన్నవరం, అక్టోబర్ 7 (తెలుగురాష్ట్రం విలేకరి):** పి. గన్నవరం మండలంలోని లంకల గన్నవరం గ్రామంలో నడిగాడి వద్ద నుండి జడ్పీ హైస్కూల్ కు వచ్చే రహదారి అధ్వానంగా మారడంతో విద్యార్థులు, రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ప.గో జిల్లాలోని అయోధ్య లంక వద్ద నుండి లంకల గన్నవరం జడ్పీ హైస్కూల్ కు వచ్చే విద్యార్థులు, నడిగాడి నుండి వచ్చే విద్యార్థులు ఈ రహదారిని వినియోగిస్తున్నారు. ఈ రహదారి 20 ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోకపోవడంతో విద్యార్థులు రైతుల ఇబ్బందులు పడుతున్నారు. ఈ రహదారి అధ్వానంగా మారడంతో నడిగాడి, వేమనవారిపాలెం ప్రధాన రహదారి మీదుగా రావడానికి తమకు పాఠశాల సమయానికి ఆలస్యం అవుతుందని విద్యార్థులు వాపోతున్నారు. నడిగాడి వద్ద నుండి హైస్కూల్ కు ఉన్న రహదారిని అభివృద్ధి చేసి సిసి రోడ్ నిర్మాణం చేపడితే అయోధ్యలంక, నడిగాడి, సమీప ప్రాంతాల విద్యార్థులకు సౌకర్యంగా ఉంటుందని వారు తెలియజేశారు. అదేవిధంగా ఈ రహదారి వలన ఆయా గ్రామాల ప్రజలు కూడా రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు తొలగుతాయని, రైతులు కూడా వ్యవసాయ ఉత్పత్తులను పొలాల వద్ద నుండి చేరవేసుకునేందుకు మంచి అవకాశం ఉంటుందని స్థానిక ప్రజలు అంటున్నారు. దీనిపై ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి ఈ రహదారి అభివృద్ధి పనులు వెంటనే చేపట్టాలని కోరుతున్నారు.

## వెలుగు వివోఏల సమస్యలు పరిష్కరించాలి: సీఐటీయూ



**చింతూరు, అక్టోబర్ 7 (తెలుగురాష్ట్రం విలేకరి):** చింతూరు డివిజన్ పరిధిలో నాలుగు మండలాల వెలుగు వివోఏల ముఖ్య బాధ్యుల సమావేశం వివోఏ యూనియన్ జిల్లా అధ్యక్షులు గొర్రె లక్ష్మయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సిఐటియు రంపచోడవరం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన వెలుగు వివో ఏల సమస్యలు పరిష్కరించాలి. కాల పరిమితి సర్క్యులర్ ను రద్దు చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. కనీస వేతనం అములు చేయాలి.ఆన్లైన్ పనులకు 5జి ఫోన్లు ఇవ్వాలి. పని భారాన్ని తగ్గించాలి. బకాయి వేతనాలు చెల్లించాలి. హెచ్ ఆర్ పాలసీని అమలు చేయాలి. స్త్రీ నిధి ఇన్వెస్ట్మెంట్ ఇవ్వాలి. వెలుగు వివో ఎలా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తదితర డిమాండ్లతో అక్టోబర్ 1 నుండి ఆన్లైన్ పనులను నిలుపుదల చేశారు. అన్ని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, షర్ప్ అధికారులు, వెలుగు వివోఏ లా సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివోఎలుని అందరినీ ఐక్యం చేసి పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా సీఐటీయూ అఖిలా భారత మహాసభలు డిసెంబర్ 31 నుండి జనవరి 1, 2, 3, 4 తేదీలలో విశాఖపట్నంలో జరుగుతున్నాయి. ఈ మహాసభలను యావత్ కార్మిక వర్గం అంత కూడా జయప్రదం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో నాలుగు మండల వెలుగు వివోఏలు మణి, దుర్గ దేవి, సుందరి, శ్రీనివాస్, రత్నకుమారి, లీలావతి, కొండమ్మ, సుధ, దూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్‌పై అవగాహన సదస్సు



**చింతూరు, అక్టోబర్ 7(తెలుగురాష్ట్రం విలేకరి):** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్యశాస్త్ర విభాగం, అర్థశాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో "సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్"పై అవగాహన సదస్సు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.రత్న మాణిక్యం తెలియజేశారు. ఈ కార్యక్రమానికి జీఎస్టీ పరిశీలకులుగా నియమించబడిన ఎస్.అమరేశ్వరరావు – చింతూరు, ఆర్. సుబ్బారెడ్డి – మారేడుమిల్లి, కేస్.వి.ఏ.ఎస్.ఆనంద్ – ఎటపాక, బి.సత్యనారాయణ – వి.ఆర్.పురం మండలాలకు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. కలెక్టరేట్ వారి ఆదేశాల మేరకు పన్నుల వ్యవస్థలో పౌరుల పాత్ర, జీఎస్టీ యొక్క ఆవశ్యకతను గురించి విద్యార్థులకు స్పష్టంగా వివరించారు. దేశా అభివృద్ధికి పన్నుల చెల్లింపు ఎంత కీలకమో తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థినీ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ జీఎస్టీ 2.0 సంస్కరణల వలన వినియోగదారులకు కలిగే ప్రయోజనాలను, జీఎస్టీ 2.0లో వివిధ స్లాబ్స్, వస్తు, సేవల పన్ను రేట్లు, ప్రభుత్వం భరించే ఆర్థిక భారం,వస్తువుల అమ్మకాలు, కొనుగోళ్లు, ఉపాధి కల్పన మొదలగు అంశాలపై విశ్లేషణాత్మకంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల వాణిజ్యశాస్త్ర విభాగాధిపతి జి.హారతి మాట్లాడుతూ జీఎస్టీ 2.0 వ్యవస్థలో వచ్చిన కొత్త నిబంధనలు, సాంకేతిక మార్పులు, వ్యాపార రంగంపై వాటి ప్రభావం గురించి వివరించారు. అర్థశాస్త్ర విభాగాధిపతి జి.వెంకట్రావు మాట్లాడుతూ జీఎస్టీ 2.0 తగ్గింపుపై వినియోగదారులకు లభించే విస్తృత ప్రయోజనాలను తెలియజేశారు. అనంతరం "జీఎస్టీ 2.0 సంస్కరణలు %–%వినియోగదారులకు కలిగే ప్రయోజనాలు " అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి కలిసి పని చేద్దాం

### శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్




**తాడేపల్లిగూడెం, అక్టోబర్ 7 (తెలుగురాష్ట్రం విలేకరి):** గ్రామాల అభివృద్ధికి ఒక ప్రణాళికతో ముందుకు వెళితే అద్భుతాలు సాధించవచ్చని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో తాడేపల్లిగూడెం, నల్లజర్ల మండలాల సర్పంచులు, కార్యదర్శులకు రెండు రోజులపాటు నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ముఖ్య అతిథి శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలిచ్చిన అవకాశాన్ని సర్పంచులు సద్వినియోగం చేసుకుంటు గ్రామాల అభివృద్ధికి ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు. పదవీకాలం చివరి రోజుల్లో శిక్షణ ఎందుకని సర్పంచులు భావించవద్దని చెప్పారు. రానున్న రోజుల్లో గ్రామ అభివృద్ధికి ఒక పౌరుడిగా మీ భాగస్వామ్యం అవసరం అవుతుందని, దానికి ఈ శిక్షణ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రజలు కట్టే పన్నుల తోటే జీతాలు తీసుకుంటున్నామనే భావనతో పంచాయతీ కార్యదర్శులు పని చేయాలని, ప్రజలకు సేవకులుగా వ్యవహరించాలని సూచించారు. డ్రామా ఏపిడి జీవీకే మల్లికార్జునరావు మాట్లాడుతూ పంచాయతీ, ఉపాధి హామీ నిధులతో గ్రామాభివృద్ధి సాధించవచ్చని తెలిపారు. జడ్పిటిసి ముత్యాల ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజా సేవకు కట్టుబడి పని చేసే నాయకుడు పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మన నాయకులు కావడం అదృష్టమని తెలిపారు. ఎంపీడీవో వి చంద్రశేఖర్ మాట్లాడుతూ సర్పంచులు, కార్యదర్శులు రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని, ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలని సూచించారు.

## అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి

### కనకదుర్గ భవాని దీక్ష పీఠం ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన



**రాజమహేంద్రవరం, అక్టోబర్ 7 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)** రాజేంద్రనగర్ నాలుగో వార్డ్ లో కలిసి ఉన్న భవానీ పీఠం వద్ద దశమి సందర్భంగా తొమ్మిది రోజులు కూడా ప్రత్యేక పూజలతో తొమ్మిది రోజులు నవరాత్రి సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు అలంకరణలతో భక్తులకు దర్శనమిస్తూ భక్తులను ఆవిడ కృపా కటాక్షాలతో చూస్తున్న తల్లి ఆ భవాని దేవి. ఈ సందర్భంగా కార్యకర్త వాసు మాట్లాడుతూ ఆలయ ధర్మకర్త రమణ ఆధ్వర్యంలో ఈ అన్నదాన కార్యక్రమం జరుగుతుంది అని ప్రతి సంవత్సరం కూడా ఇలా భారీ ఎత్తున భక్తుల మరియు కమిటీ సహకారంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఆలయ కమిటీ సభ్యుడు వాసు మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా ఈ ఈ విధంగా గుడి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో నీలాద్రి రమణ, హరిత, శ్రీలక్ష్మి, వాసు, ప్రసాద్, జె వాసు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి రామాయణం గొప్ప కావ్యం

### -ఐటీడీఏ ఏపీవో జనరల్ డి.ఎన్.వి రమణ



**రంపచోడవరం, అక్టోబర్ 7 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** ప్రపంచంలోనే వాల్మీకి రామాయణం గొప్ప కావ్యమని అందుకు ప్రతి వ్యక్తి రామాయణం చదవాలని రంపచోడవరం ఐటీడీఏ ఏపిఓ జనరల్ డి.ఎన్.వి. రమణ పేర్కొన్నారు.గురువారం స్థానిక ఐటీడీఏ కార్యాలయ సమావేశపు హాలులో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో, సిబ్బందితో వాల్మీకి జయంతి సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి ఐటీడీఏ ఏపీఓ జనరల్ డి ఎన్ వి రమణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్మీకి రామాయణం అనేది గొప్ప గ్రంథం అని ఈ రామాయణ గ్రంథాన్ని అందరూ చదివి అవగాహన చేసుకుంటే రానున్న తారల వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన అన్నారు. వాల్మీకి రామాయణం సారాయి గోదావరి నది తీరాన వాల్మీకి రామాయణం ప్రారంభించి కొంతకాలం తమిళనాడు రాష్ట్రంలోని రామేశ్వరం చేరుకొని అక్కడ కొంతకాలం రామాయణం రాసి అదేవిధంగా అక్కడినుండి శ్రీలంక చేరుకొని అక్కడ రామాయణాన్ని పూర్తిచేసి వాల్మీకి మహర్షి చనిపోయారని కొన్ని గ్రంథాలలో తెలుస్తుందని ఆయన అన్నారు. ఈ వాల్మీకి రామాయణం సుమారు 83 వేల పదాలతో 24 వేల శ్లోకాలు రచించి ఏడు ఖండాలుగా విభజించడం జరిగిందని ఆయన అన్నారు. రాముడు దేవుడని వాల్మీకి రామాయణం ద్వారా ప్రపంచానికి తెలిసిందని ఆయన అన్నారు. వాల్మీకి రామాయణం చదివి అవగాహన చేసుకుని ఇతరులకు రామాయణం గురించి తెలియజేయాలని ఆయన అన్నారు.అదేవిధంగా వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ డేవిడ్, ఎస్ ఓ టి. మార్తమ్మ, సూపర్డెంట్ బి కిషోర్, ఐటీడీఏ మేనేజర్ బి రాజు, సీనియర్ అసిస్టెంట్లు వేదవతి, పి వెంకటేశ్వరరావు, రాజన్, చక్రధర్, పల్లాల భీమ్ రెడ్డి, పల్లాల లక్ష్మిరెడ్డి, సూపర్డెంట్ రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కనీస సౌకర్యాలు లేని బాక్సింగ్ పోటీలు ఎందుకు?

## ఆవేదన వ్యక్తం చేసిన మధుసూదన్ రావు

**రాజమహేంద్రవరం, అక్టోబర్ 7( గోదావరి ప్రతినిధి):** రాజమండ్రిలో నిర్వహించే స్కూల్ గేమ్స్, బాక్సింగ్ పోటీలకు మా అసోసియేషన్ కు కనీస సమాచారం లేదని ఆంధ్ర ప్రదేశ్ బాక్సింగ్ జెనరల్ సెక్రటరీ, మాజీ కార్పొరేటర్, స్టాండింగ్ ఛైర్పర్సన్ పూజారి మధుసుధనరావు అన్నారు. ఈ మేరకు మంగళవారం మీడియాకు ఓ లేఖను విడుదల చేశారు. రాజమండ్రి లో స్కూల్ గేమ్స్ బాక్సింగ్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తమకు సమాచారం తెలిసిందని, అయితే ఇక్కడ సరైన బాక్సింగ్ రింగ్, సదుపాయం లేవని ఆవేదన వ్యక్తంచేశారు. అలాగే అవగాహనఉన్న కమిటీ సభ్యులు టోర్నమెంట్ ను నిర్వహించడం లేదని వాపోయారు. మా అసోసియేషన్ కు అధికారికంగా ఎటువంటి సమాచారం టోర్నమెంట్ నిర్వాహకులు ఇవ్వలేదన్నారు. కేవలం ఫిజికల్ డైరెక్టర్ (పీడీలు) ద్వారా ఈ కార్యక్రమం జరిపిస్తున్నారని, వారికి జడ్జిమెంట్ విషయంలో సరైన అవగాహన ఉండదన్నారు. గతంలో విజయవాడలో స్కూల్ గేమ్స్ సరైన కమిటీ సభ్యులు నిర్వహించకపోడం వలన బాక్సింగ్ చేసిన పిల్లలు గాయాలు గురి అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా పక్షపాతంతో జడ్జిమెంట్ ఇవ్వడం వలన ఎంతోమంది నేషనల్ మెడలిస్టులు బాక్సింగ్ ఆడే అవకాశం కోల్పోయారన్నారు. ఈసారి రాజమండ్రిలో బాక్సింగ్ పోటీలు ఏ విధమైన పరికరాలు లేకుండానే జరుపుతున్నారని, చక్కబల్లలు, మ్యాట్లు వేసి బాక్సింగ్ గేమ్ ను నిర్వహిస్తున్నారని తెలిపారు. దీనివలన ఎంతోమంది



పిల్లలకు గాయాలయ్య అవకాశం ఉన్నది వాళ్ల స్పృహ కూడా కోల్పోయే అవకాశం మెండుగా ఉన్నాయన్నారు. మోకాలు దెబ్బతిని పరిస్థితి కలుగుతుందని, బాక్సింగ్ రింగ్ అందుబాటులో ఉంచాలని సూచించారు. ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఐ. వెంకటేశ్వరరావు, స్కూల్ గేమ్స్ సెక్రటరీ భానుమూర్తి, ఈ బాక్సింగ్ టోర్నమెంట్ సరైన పద్ధతిలో నిర్వహించాలని సూచించినా కనీస స్పందన లేదని ఆవేదన వ్యక్తంచేశారు. పిల్లల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని ఈ బాక్సింగ్ టోర్నమెంట్ను విశాఖపట్నం జిల్లాలో నిర్వహించాలని ఏపీ బాక్సింగ్ అసోసియేషన్ తరపున నిర్వహించాలని అనుకుంటున్నామని, ప్రభుత్వం నుండి టోర్నమెంట్ నిర్వహించడానికి సగం ఖర్చులు అందిస్తే మిగతా సగం అసోసియేషన్ తరపున ఖర్చు పెట్టుకుని పిల్లలకు లాడ్జింగ్ అండ్ బోర్డింగ్ ఖర్చులు చూసుకుంటామని తెలిపారు. ఈ టోర్నమెంట్ను విశాఖపట్నంలో ద్రోణాచార్య అవార్డు గ్రహిత సమక్షంలో, ఇంటర్నేషనల్ క్వాలిఫైడ్ కోచెస్ మరియు బీఎఫ్ ఐ రెఫరీలు నేషనల్ లెవెల్ లో జూనియర్ అండ్ సబ్ జూనియర్ బాక్సిన్ ఆటగాళ్లతో నిర్వహిస్తామన్నారు . పిల్లల సంరక్షణకు పూర్తి బాధ్యత మా ఏపీ బాక్సింగ్ అసోసియేషన్ తరపున వహిస్తుందని చెప్పారు. పిల్లలు భవిష్యత్తు దృష్ట్యాసారం ఈ టోర్నమెంట్ను విశాఖపట్నంలో అవగాహన కలిగియున్న కమిటీ సభ్యులతో నిర్వహించాలనేది మా కోరిక అన్నారు. ఈమేరకు మంత్రి నారా లోకేష్ తో పాటు శాప్ చైర్మన్, క్రీడా శాఖ మంత్రి, పాఠశాల విద్యాశాఖ కమీషనర్లకు దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు.

# రైతు సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

## -మహాసభల కరపత్రాలు విడుదల చేసిన రైతు సంఘం నాయకులు



**జంగారెడ్డిగూడెం, అక్టోబర్ 7 (తెలుగురాష్ట్రం విలేఖరి):** రైతు రక్షణ, వ్యవసాయ రంగ పరిరక్షణ కోసం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కృషి చేస్తోందని ఆ సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ చెప్పారు. పట్టణంలో యుటిఎఫ్ భవనం హాలులో 23వ మహాసభల నిర్వహణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈనెల 30,31 తేదీల్లో జంగారెడ్డిగూడెంలో నిర్వహించే ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా 23వ మహాసభల నిర్వహణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కె. శ్రీనివాస్ మాట్లాడుతూ రైతు మనుగడ కోసం రైతు ఉద్యమాలే మార్గమన్నారు. వ్యవసాయం సంక్షోభంలో ఉందని, రైతులు ఇబ్బందుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే విధానాలు నేటి రైతాంగానికి అవసరమన్నారు. రైతు ఆత్మహత్యల్లో దేశంలో మన రాష్ట్రం 3వ స్థానంలో ఉందని దీనిని బట్టి రైతుల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థమవుతుందని చెప్పారు. రాష్ట్రంలో రైతులు తీవ్ర అప్పుల్లో ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు రక్షణ కోసం చట్టాలు కాకుండా రైతుల వ్యవసాయాన్ని దెబ్బతీసి కార్పొరేట్ కంపెనీల కోసం ప్రభుత్వాలు చట్టాలు చేస్తున్నాయని విమర్శించారు. ఈ పరిస్థితుల్లో రైతు రక్షణ, వ్యవసాయ పరిరక్షణ కోసం కృషి చేయాల్సిన కర్తవ్యం అందరు పైనా ఉందని చెప్పారు. ఈనెల 30,31తేదీల్లో జంగారెడ్డిగూడెం లో నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ మహాసభలకు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల నుండి 250 మంది రైతు ప్రతినిధులు, రైతు సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరుకానున్నారని వివరించారు. అన్ని పంటల రైతాంగ సమస్యలపై చర్చించి తీర్మానాలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిరిబత్తుల సీతారామయ్య, సిఐటియు మండల కన్వీనర్ పసల సూర్యారావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల అధ్యక్షులు అనపర్తి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు బోడిక రామచంద్రరావు, గోలి నర్సిరెడ్డి, సహాయ కార్యదర్శులు మాంద్రు సూర్యచంద్రం, అల్లూరి వెంకట రామరాజు పలువురు రైతులు పాల్గొన్నారు.

# కష్టం ఏదైనా ఆదుకునే ఆపద్బాంధవుడు

## -ఎమ్మెల్యే బొలిశెట్టిజి

**తాడేపల్లిగూడెం, అక్టోబర్ 7(తెలుగురాష్ట్రం విలేకరి):** కష్టం అని తెలిస్తే చాలు నేనున్నాంటూ ముందుకొచ్చి ఆదుకునే ఆపద్బాంధవుడు, కార్యకర్తలకు కొండంత అండగా ఉంటూ వెన్ను తట్టి ప్రోత్సహిస్తారు, ఆయన మాట ఇచ్చారంటే శిలాశాసనమే. ఆయన మరేవరో కాదు మన తాడేపల్లిగూడెం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అని పలువురు జనసేన నాయకులు కితాబిచ్చారు. పట్టణంలోని 24వ వార్డు యాగర్లపల్లికి చెందిన జనసేన నాయకుడు యజ్జల రమేష్ కొద్దిరోజులుగా లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఇంటి వద్దనే ఉంటున్నారు. ఈ విషయం జనసేన పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశీకి తెలియగా, ఆయన ఎమ్మెలే బొలిశెట్టి శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే స్పందించి రమేష్ ను మంగళవారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ రూ. 10 వేలు, పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశి రూ.5000 లు,24 వ వార్డు ఇంచార్జ్ పోలిశెట్టి సుబ్బారావు రూ. 5000 వేలు ఆర్థిక సహాయాన్ని కలిపి మొత్తం రూ. 20 వేలు ఎమ్మెల్యే చేతుల మీదుగా బాధితునికి అందజేశారు.



**పోలియో బాధితురాలికి ఆర్థిక సహాయం**

మండలంలోని కొమ్ముగూడెం గ్రామానికి చెందిన చేబ్రోలు సాయి నవ్య పుట్టుకతోనే పోలియోతో ఇబ్బంది పడుతుంది. సాయి నవ్య తల్లి బేబీ ఆమెను మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి తీసుకొచ్చి తమ కుమార్తె పడుతున్న కష్టాలను తెలియజేసారు. ద్వారకాతిరుమల విఐఆర్ఆర్డి హాస్పిటల్ వారు ఆపరేషన్ చేయాలని సూచించారని, అందుకు తగిన స్తోమత తమకు లేదని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కు వివరించారు. దివ్యాంగురాలు సాయి నవ్య పరిస్థితిని అర్థం చేసుకున్న ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఆమెకు రూ.10 వేలు తన సొంత నిధులను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఆమెకు అవసరమైన శస్త్ర చికిత్స చేయించడానికి తిరుపతి బిఐఆర్ఆర్డి ఆసుపత్రి డైరెక్టర్ తో మాట్లాడి ఆమె వైద్యానికి తగిన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశి, చాపల రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కామిశెట్టి శ్రీనివాస్, ముదునూరు సొసైటీ త్రిసభ్య కమిటీ డైరెక్టర్ బుద్దన నారాయణ, పాలూరి వెంకటేశ్వరరావు, కొనకళ్ళ హరనాథ్, అడ్డగర్ల సూరి, దంగేటి సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ లింగంపల్లి స్వాతి, శ్రీరామ్ లక్ష్మణ్ సోదరులు, వార్డు జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా వాల్మీకి జయంతి



**జీలుగుమిల్లి, అక్టోబర్7 (తెలుగురాష్ట్రం విలేఖరి):** వంకావారిగూడెం వాల్మీకి విజ్ఞాన కేంద్రంలో రామాయణం సృష్టికర్త వాల్మీకి జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విజ్ఞాన కేంద్రం పరిపాలన అధికారి టిఎస్ రవికుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ధర్మమే జీవన మూలం, న్యాయం మరియు క్షమా శీలతతో జీవించాలని అన్నారు. సత్యం, ధైర్యం, ఆత్మవిశ్వాసం ఇవే మానవుని ఆభరణాలని, ఇతరులకు హామీ చేయకపోవడమే గొప్ప పుణ్యం అని అన్నారు. రామాయణం ద్వారా ప్రపంచ మానవాళికి మార్గదర్శకంగా చూపి, మర్యాద పురుషోత్తముడైన రాముడి, రాముడు జీవితం మనందరికీ ఆదర్శనీయమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో తెల్లం వెంకటేశ్వరరావు, ఊకా సూర్య చంద్రరావు, తెల్లం వెంకటేశ్వరరావు, యు. శివశంకర్, కే. గౌరీశ్రీ, వి. కామేశ్వరి, పి. మహేష్, అమల, వేదుల జనార్ధన్ రావు, లక్ష్మీ, విద్యార్థిని తన్మయి, హేమ స్కంద, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇజ్రాయిల్ మానవమరణ హోమాన్ని నిలుపుదల చేయాలి

## -సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పి. ప్రసాద్ డిమాండ్




**జంగారెడ్డిగూడెం, అక్టోబర్ 7 (తెలుగురాష్ట్రం విలేఖరి):** సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు దర్మల సురేష్ అధ్యక్షతన పాలస్తీనాలో అమాయక ప్రజలను గత రెండు సంవత్సరాలుగా బాంబులు వేసి చంపేస్తున్న ఇజ్రాయిల్ వైఖరిని ఖండిస్తూ దేశవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు జరపాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పి. ప్రసాద్ మాట్లాడుతూ గాజాపై ఇజ్రాయిల్ యుద్ధం ప్రారంభించి నేటికీ రెండు సంవత్సరాలు పూర్తయిందని ఈ సమయంలో 70 వేల మంది అమాయక పాలస్తీనా పౌరులను చంపివేశారని లక్షా డెబ్బై ఐదు వేల మంది పాలస్తీనా పౌరులు కాళ్లు చేతులు కోల్పోయి వికలాంగులయ్యారని అన్నారు అనునిత్యం విమానాలతో మిస్సయ్యాలతో బాంబులు వేస్తూ చిన్నపిల్లలు మహిళలను చంపి వేస్తున్నారని అక్కడ ఉన్న స్కూల తో సహా భవనాలన్నీ కూల్చివేశారని, ప్రభుత్వ అధికారులు చాలామంది చనిపోయారని, స్థానిక అంతర్జాతీయ విలేకరులు 273 మందిని సైతం చంపేశారని అన్నారు. మానవ సమాజం సిగ్గుపడే విధంగా పాలస్తీనా పౌరులకి మంచి నీళ్లు ఆహారం అందకుండా చేస్తున్నారని కొన్ని స్వచ్ఛంద సంస్థలు ఆహారం మంచినీళ్లు పంచుతుంటే లైన్లో ఉన్న ప్రజలపై కూడా బాంబులు వేస్తూ తుపాకులతో కాలుస్తున్నారని సభ్య సమాజం తీవ్రంగా ఖండించినా ఆ పాలస్తీనా భూభాగాన్ని ఆక్రమించడం కోసం ఇజ్రాయిల్ అధ్యక్షుడు బెంజిమెన్ నెతన్యాహు అమెరికా అండతో బరితెగించి దాడులు చేస్తున్నాడని అన్నారు. ఐక్యరాజ్యసమితి తీవ్రంగా ఖండించినా ప్రపంచంలో అమెరికా తప్ప అన్ని దేశాలు ఖండిస్తున్నా ఈ మానవ మారణ హోమాన్ని నిలుపుదల చేయడం లేదని విమర్శించారు. అంతర్జాతీయ న్యాయస్థానం ఇజ్రాయిల్ అధ్యక్షుడు నెతన్యాహూపై తీవ్ర విమర్శలు చేసిందని అన్నారు. భారతదేశ గత అనేక దశాబ్దాలుగా పాలస్తినాకు అండగా ఉంటుందని కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక ఇజ్రాయిల్ కి అనుకూలంగా అడుగులు వేస్తుందని విమర్శించారు. ప్రపంచ ప్రజలందరూ ముక్తకంఠంతో ఈ దాడులను ఖండించాలని పిలుపునిచ్చారు. ఇంకా సభను ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి టి సుధాకర్, ముస్లిం జేఏసీ నాయకులు షేక్ ముస్తఫా, షేక్ నజీర్ అబ్దుల్, షాహి షేక్ బాజీ, (టిప్ టాప్)మహమ్మద్ షహీన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దాల ప్రసాద్ మాట్లాడుతూ నవ నాగరిక సమాజంలో మానవుడు ఎంతో అభివృద్ధి చెందాడని, ఇప్పటికీ భూములు కోసం దేశాల కోసం ప్రజలను చంపడం దుర్మార్గమైన చర్య అని బలవంతుడిదే రాజ్యం అన్నట్లుగా ఈరోజు ఇజ్రాయిల్ వ్యవహరిస్తున్నదని విమర్శించారు. పాలస్తీనా ప్రజలకు అండగా ప్రపంచ దేశాలు ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం వేలాది మందితో భారీ ప్రదర్శన ప్రారంభమైంది. బస్టాండ్, బోసు బొమ్మ సెంటర్, గంగానమ్మ గుడి, పొట్టి శ్రీరాములు విగ్రహం మీదుగా ధర్మన్న స్మారక భవనం చేరుకుంది. ఈ కార్యక్రమానికి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు పి. శ్రీనివాస్, కారం రాఘవ, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.వి రమణ, మొల్లేటి శ్రీనివాస్, అఖిలభారత రైతు కూలీ సంఘం నాయకులు వి. సద్గురు, ప్రగతిశీల మహిళా సంఘం నాయకులు పెట్టి భారతి, కురసం లత, కారం అరుణ, కే రామలక్ష్మి, పి వై ఎల్ నాయకులు కెచ్చేల పోతిరెడ్డి, తగరం బాబురావు, గురుగుంట్ల ప్రసాద్, పిడిఎస్ యు నాయకులు ఈ. భూషణం, అరుణోదయ సాంస్కృతిక సమైక్య నాయకులు నడపల మక్కా రెడ్డి, న్యాయవాదులు యు. ఏసుబాబు, భాషా, శ్యామ్, షేక్ అదిల్, మహమ్మద్ రఫీ, సయ్యద్ అన్వర్, షేక్ నహిబ్, సాహెబ్ షరీఫ్ తదితరులు నాయకత్వం వహించారు

# తేజస్ స్టీల్ ఇండస్ట్రీని వరించిన స్వచ్ఛ ఆంధ్రా అవార్డు

## కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న మండవిల్లి శివ సతీమణి మాధవిలత



**రాజమండ్రి, అక్టోబరు7 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్రా స్వర్ణ ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా రాజమండ్రికి చెందిన తేజస్ స్టీల్ ఇండస్ట్రీస్ అధినేత మండవిల్లి మాధవి లత జిల్లా స్థాయిలో స్వచ్ఛ ఇండస్ట్రీస్ అవార్డు అందుకున్నారు. రాజమండ్రి రూరల్ లోని స్టీల్ కిచెన్ సింక్స్ తయారీదారులైన మెస్సర్స్ తేజస్ స్టీల్ ఇండస్ట్రీస్ (ఎం.ఎస్.ఎం.ఈ.ఎస్) విభాగంలో ఈ అవార్డును సోమవారం సాయంత్రం శ్రీ వెంకటేశ్వర ఆనం కళాకేంద్రంలో జరిగిన అవార్డుల పురస్కార ప్రదాన సభలో కలెక్టర్ కీర్తీ చేకూరి చేతుల మీదుగా వైశ్య ప్రముఖుడు మండవిల్లి శివ సతీమణి మండవిల్లి మాధవిలత ఆందుకున్నారు. ఈ సందర్భంగా మాధవి లత మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ఒకేఒక స్టీల్ కిచెన్ సింక్స్ పరిశ్రమ అయిన తమ సంస్థకు స్వచ్ఛ ఇండస్ట్రీస్ విభాగంలో జిల్లా స్థాయిలో స్వచ్ఛ ఆంధ్రా అవార్డు లభించిందని, ఈ పురస్కారాన్ని జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, అనపర్తి, కొవ్వూరు ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ముప్పిడి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా స్వీకరించడం చాలా ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండవిల్లి శివ, కుమార్తె శాంభవి తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపేట మండల పరిషత్ కార్యాలయానికి "స్వచ్ఛ ఆంధ్ర" అవార్డు

**కొత్తపేట, అక్టోబర్ 7:( తెలుగు రాష్ట్రం )** స్వచ్ఛ ప్రభుత్వ కార్యాలయాల కేటగిరీలో కొత్తపేట మండల పరిషత్ కార్యాలయం జిల్లా స్థాయి స్వచ్ఛ ఆంధ్ర అవార్డును అందుకుంది. ఈ అవార్డును జిల్లా కలెక్టర్ డాక్టర్ మహేష్ కుమార్ రావిరాల చేతులమీదుగా అమలాపురంలో జరిగిన కార్యక్రమంలో కొత్తపేట ఎంపీడీఓ నరేష్ కుమార్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యాలయాలను శుభ్రంగా, పరిశుభ్రంగా ఉంచడంలో కొత్తపేట మండల పరిషత్ కార్యాలయం ఆదర్శంగా నిలిచిందని అభినందించారు. అధికారులు, సిబ్బంది సమిష్టి కృషి ఫలితమిదని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు, సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# విద్యార్థుల సేవలో సత్యనారాయణ

## వసతి గృహ విద్యార్థులకు పరుపులు, దిండ్లు పంపిణీ



**తాడేపల్లిగూడెం, అక్టోబర్7 (తెలుగురాష్ట్రం విలేకరి):** విద్యార్థుల అభ్యున్నతే లక్ష్యంగా తన సంపాదనలో కొంత భాగాన్ని సేవా కార్యక్రమాలకు వినియోగిస్తూ ఔరా అనిపిస్తున్నారు. సేవే పరమార్ధంగా భావిస్తూ ముందుకు సాగుతూ పలువురి ప్రశంసలు అందుకుంటున్నారు. ఆయనే పెంటపాడు మండల పరిషత్ కార్యాలయంలో పరిపాలన అధికారిగా పనిచేస్తున్న తోరాటి వెంకట సత్యనారాయణ. మానవ సేవే మాధవ సేవ అని నమ్మి వసతి గృహ విద్యార్థుల కోసం రూ లక్షలాది రూపాయలను వెచ్చిస్తున్నారు. వివరాలలోకి వెళితే... వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థులు కటిక నేలపై పడుకుని ఇబ్బందులు పడేవారు. విషయం తెలుసుకున్న సత్యనారాయణ మనస్సు చలించిపోయింది. వారి కోసం తనవంతుగా ఏదొకటి చేయాలని సంకల్పించారు. అనుకున్నదే తడవుగా సొంత రూపాయలను ఖర్చు చేసి పెంటపాడు వసతి గృహంలో ఉంటున్న 45 మంది విద్యార్థులకు పరుపులు, దిండ్లు, వాటి కవర్లను కొని విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యార్థులు ఆయా పరుపులపై హాయిగా నిద్రిస్తూ ఎంతో ఆనందాన్ని పొందుతున్నారు. వారి తల్లిదండ్రులు కూడా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. నెల రోజుల క్రితం పరిమెల్ల వసతిగృహంలో ఉంటున్న 75 మంది విద్యార్థులకు కూడా పరుపులు, దిండ్లు, వాటి కవర్లు కొని పంపిణీ చేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. సేవా గుణంలోనే కాకుండా విధులను అంకిత భావంతో నిర్వహిస్తూ తోటి ఉద్యోగులకు సైతం ఆదర్శంగా నిలుస్తున్నారు. విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ ఉత్తమ పరిపాలన అధికారి అవార్డును సైతం అందుకున్నారు. గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలను కూడా నిర్వహిస్తారు. తాజాగా వసతి గృహ విద్యార్థులకు పరుపులు, దిండ్లు, కవర్ల పంపిణీ కార్యక్రమానికి హాజరైన ఎంపీడీవో రాంప్రసాద్, ఎంఈఓ టీవీ. రామకృష్ణ,పరిమెల్ల, యానాలపల్లి సర్పంచ్ లు గొర్రెల వెంకట కోటేశ్వరరావు, గోకా ఛాయాదేవి ముసలిసత్యనారాయణ, సూర్య కళావతి, జనసేన మండల అధ్యక్షుడు పుల్లా బాబి, ఉపాధ్యక్షులు సుంకర యేసు మాట్లాడుతూ సమాజ సేవలో సత్యనారాయణ స్ఫూర్తిదాయికమైన అడుగులు వేస్తుండటంతోపాటు విద్యార్థుల సేవలో తరిస్తుండటం అభినందనీయమని ప్రశంసించారు. ఈ సందర్భంగా దాత సత్యనారాయణ మాట్లాడుతూ వసతి గృహ విద్యార్థులకు పరుపులు, దిండ్లు, కవర్లు కొనుగోలు చేసేందుకు తాను సొంత సొమ్ములు రూ 1.50 లక్షలు ఖర్చు చేశానని తెలిపారు. ఈ సేవా కార్యక్రమంతో ఎంతో ఆత్మ సంతృప్తి కలిగిందని చెప్పారు. భవిష్యత్తులోనూ ఇటువంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానని వివరించారు.

# అమరావతి ఎఫ్ ఆర్టీఐ జనరల్ సెక్రటరీ గా పఠాన్ రెహ్మాన్ ఖాన్



**తుళ్ళూరు, అక్టోబర్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఫోరమ్ ఫర్ ఆర్టీఐ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి కమిటీ జనరల్ సెక్రటరీ గా పఠాన్ రెహ్మాన్ ఖాన్ ను నియమిస్తున్నట్లు ఏపీ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పిట్ బాలరాజు ప్రకటించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులు ప్రత్తిపాటి చంద్రమోహన్ ఆదేశాల మేరకు కుల, మత, లింగ, పార్టీ రహితంగా ఉంటూ సమాచార హక్కు చట్టం హ్యూమన్ రైట్స్ మరియు లోకాయుక్త పై అవగాహన కల్పించటమ్ కోసం స్వచ్ఛందంగా పని చేయాలన్నారు. సోషల్ వర్కర్ గా పని చేయాలి అనే ఇంట్రస్ట్ ఉండి ,స్వార్థం లేని వారికి మాత్రమే పదవులలో అవకాశం కల్పిస్తున్నాం అని ,ప్రజలకు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవా లనీ సూచించారు. రాజధానిలో రైతుల పిల్లలకు, అణగారిన వర్గాలకు ఎల్కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య, వైద్యం అందించాలని అలాగే రైతులకు ప్లాట్లు అప్పగించాలన్న ప్రధాన డిమాండ్ లతో రాజధాని కమిటీ పనిచేస్తుందని వివరించారు. మహిళా,యూత్, స్టూడెంట్, ఎంప్లాయిస్ తదితర విభాగాలలో కమిటీలు ఏర్పాటు చేస్తామని చెప్పారు.

# స్వచ్ఛ ఆంధ్రా అవార్డుకి అంగన్‌వాడీ టీచర్ హేమలత ఎంపిక



**ఏలూరు, అక్టోబర్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఏలూరు జిల్లా.. చింతలపూడి ICDS ప్రాజెక్ట్ లోని స్వచ్ఛ ఆంధ్రా అవార్డు కి గాంధీనగర్ అంగన్వాడీ టీచర్ డి. హేమలత ఎంపికయ్యారు. చింతలపూడి సెక్టార్ గాంధీనగర్ అంగన్వాడీ టీచర్ కు సోమవారం ఏలూరులో కలెక్టర్ వెట్రి సెల్వి , ICDS PD చేతుల మీదగా స్వచ్ఛ ఆంధ్రా అవార్డు ఇవ్వటం జరిగింది. చింతలపూడి ICDS ప్రాజెక్ట్ సీడీపీఓ టీ.సత్యవతి , సెక్టార్ సూపర్ వైజర్ P.లీలా కుమారి కార్యలయ సిబ్బంది పలువురు డి. హేమలత ను అభినందనలు తెలియజేసారు. అంగన్వాడీ ఉద్యోగులు అందరూ హర్షం వ్యక్తం చేసారు.

# వాల్మీకి మహర్షి జీవితం స్ఫూర్తిదాయకం ఎంపీ పుట్టా మహేష్ కుమార్.




**ఏలూరు, అక్టోబర్ 07 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

కృషి ఉంటే మనుషులు ఋషులౌతారు, మహాపురుషులవుతారన్న మాటలకు వాల్మీకి మహర్షి జీవితం ఒక ప్రత్యక్ష నిదర్శనం అన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. వాల్మీకి జయంతి సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేసిన ఏలూరు ఎంపీ.. రామాయణ మహా కావ్యాన్ని రచించిన వ్యక్తిగా ప్రతి హిందువు పూజించాల్సిన మహా ఋషి వాల్మీకి అని, అయన జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం అన్నారు. ?వేట వృత్తిగా అడవుల్లో బోయవాడిగా జీవిస్తున్న సమయంలో.. ఒక ప్రాణం తీయడం ఎంత తప్పో తెలుసుకుని ఘోర తపస్సు చేసి, ఋషిగా మారిపోయిన వాల్మీకి చరిత్ర అందరూ తెలుసుకోవాలన్నారు. మహర్షిగా మారిన తర్వాత 23 వేల శ్లోకాలు, 4 లక్షల ఎనభైవేల పదాలతో రామాయణ మహా కావ్యాన్ని రచించి, కోట్లాదిమంది భారతీయులకు ఇదిగో, ఇదీ రాముడంటే, ఇదీ రాముని చరిత్ర అని తెలియచేసిన గొప్ప మనిషి వాల్మీకి. ధర్మం, నీతి, స్నేహం, కుటుంబ విలువలను మనకు నేర్పే ఒక అద్భుత పాఠం రామాయణం. అటువంటి మహా గ్రంథాన్ని కోట్లాది హిందువులకు కానుకగా ఇచ్చిన ఆ మహనీయునికి ఘన నివాళి అర్పిస్తున్నట్లు తెలిపారు. వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించి, నిర్వహిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. యువగళం పాదయాత్ర సందర్భంగా బోయ, వాల్మీకి కులస్థుల విజ్ఞప్తి మేరకు యువనేత నారా లోకేష్ గారు హామీ ఇచ్చిన విషయం, అందుకు అనుగుణంగా గత ఏడాది అక్టోబర్ లో ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిన విషయాన్ని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ ఉదయం ఏలూరు ఎంపీ క్యాంపు కార్యాలయంలో వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# మంచినీ సౌకర్యం కల్పించాలి రోడ్డుపై బైఠాయింపు



**అనకాపల్లి, అక్టోబర్ 7 :(తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

మంచినీటి సౌకర్యం కల్పించాలని గొల్లపేట గ్రామస్తులు బిందులతోరోడ్లపై బైఠాయించారు. అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం కొత్తూరు పంచాయతీ గొల్లపేట గ్రామంలో50 కుటుంబాలు 250 మంది జనాభా నివసిస్తున్నారు. 2023-24 సంవత్సరంలో జల జీవన్ మిషన్ ద్వారా 10000 వాటర్ ట్యాంక్ నిర్మాణం చేశారు. 22000 లక్షల రూపాయలు నిధులు ఖర్చు పెట్టారు. రెండు రోజులు మాత్రమే నీరుఇచ్చారు. ట్యాంకుల నుంచి కుళాయిల ద్వారా నేటికీ గ్రామస్తులకు నీళ్లు ఇవ్వడం లేదు. ఆర్డబ్ల్యూఎస్ అధికారులు తక్షణమే స్పందించి విద్యుత్ అధికారులతో సంప్రదించి. నీరు ఇప్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు. తక్షణమే అధికారులు స్పందించకపోతే ఎంపీడీవో కార్యాలయం వద్ద బిందువులతో ముట్టడిస్తామని గ్రామస్తులు హెచ్చరించారు. గ్రామస్తులకు సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే గోవిందరావు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఈ చిరంజీవి మద్దతుగా నిలిచారు.. మెలం సత్యవతి.మెలం మెలం అచ్చి అమ్మాఅచ్చి అమ్మా చందాక రాజబాబు తదితరులు పాల్గొన్నారు

# శ్యామలాంబ ఆలయ అభివృద్ధికి రంగం సిద్ధం

## నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

**రాజమహేంద్రవరం, అక్టోబర్ 7(తెలుగురాష్ట్రం ప్రతినిధి):** ఎంతో ఘన చరిత్ర కలిగిన శ్రీ శ్రీ శ్రీ శ్యామలాంబ అమ్మవారి దేవస్థానానికి నూతనంగా నియమించబడిన పాలకమండలి పనిచేయాలని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు( వాసు) అన్నారు. కుటమి ప్రభుత్వం హిందూ దేవాలయాల అభివృద్ధికి, ఆస్తుల పరిరక్షణకు కట్టుబడి ఉందన్నారు. స్థానిక మంగళవారం పేట రౌతు తాతల కళ్యాణ మండపం నూతన లో నూతన పాలకమండలి సభ్యులు చేత ఆలయ ఈవో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా రాజమండ్రి నగరంలోని దేవాలయ, ధర్మదాయ శాఖల కమిటీలు నియామకం జరుగుతుందన్నారు. ఇంతవరకు ఆరు కమిటీల నియామకం పూర్తిచేశామని, మరో ఏడు కమిటీలు త్వరలో నియామకం జరుగుతుందన్నారు. శ్రీ శ్రీ శ్రీ శ్యామలాంబ అమ్మవారి దేవస్థానా నూతన పాలకవర్గం దేవస్థాన అభివృద్ధికి, సంక్షేమానికి బాధ్యతతో పనిచేయాలని , ప్రభుత్వానికి ప్రజా ప్రతినిధులకు మంచి పేరు తేవాలని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 14 నెలల కాలంలో రాజమండ్రి నగరంలో సుమారు రూ. 170 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని ఆయన అన్నారు. రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలో తమ కూటమి విజయదుందుభి సాధించడం ఖాయమన్నారు. ప్రధాని మోడీ ఇటీవల జిఎస్టి పన్నులను సరళీకరించడంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు లాభపడుతున్నారని అన్నారు.శ్రీ శ్రీ శ్రీ శ్యామలాంబ అమ్మవారి దేవస్థానా నూతన పాలకవర్గం చైర్మన్ గా నియమితులైన కడియాల వీరభద్రరావు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీలో క్రియాశీలక సేవలందిస్తూ ఉన్నట్లు తెలిపారు. ఎంతో ఘనచరిత్ర కలిగిన శ్రీ శ్రీ శ్రీ శ్యామలాంబ అమ్మవారి దేవస్థానా పాలకవర్గం చైర్మన్ గా నియమించిన కుటమి ప్రభుత్వ అధిష్టానానికి సీఎం చంద్రబాబు నాయుడుకు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ శ్రీ శ్రీ శ్యామలాంబ అమ్మవారి దేవస్థానా నూతన పాలకవర్గాన్ని మిత్రులు, అభిమానులు, కూటమి నాయకులు పెద్ద ఎత్తున పూలమాలతో ఘనంగా సత్కరించి తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రమాణ స్వీకారం చేసిన సభ్యులు వీరే**

శ్రీ శ్రీ శ్రీ శ్యామలాంబ అమ్మవారి దేవస్థానా నూతన



పాలకమండలి చైర్మన్ గా కడియాల వీరభద్రరావు , డైరెక్టర్లు గా ఏ. వెంకట సత్య అప్పారావు ,బోను ఈశ్వరి, మల్లపురెడ్డి వరలక్ష్మి, తాడి వలస వెంకటలక్ష్మి, కారుమూరు సురేష్, కూర గంటి త్రినాథ్, కెల్లా జయలక్ష్మి, తోర్లపాటి శాలిని , ఎం. పద్మావతి, అండలూరి చంద్రశేఖర్ తదితరులు ప్రమాణస్వీకారం చేశారు.

# సిజేఐపై దాడికి యత్నించడం దేశ ప్రతిష్టను దెబ్బతీయడమే

## దళిత, ప్రజా సంఘాలు ఆందోళన




**రాజోలు, అక్టోబర్ 7 :(తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

భారతదేశ అత్యున్నత ధర్మాసనమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై సనాతన ధర్మం పేరుతో దాడికి యత్నించడం భారతదేశ ప్రతిష్టను దెబ్బతీయడమేనని దళిత ప్రజాసంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా రాజోలు పట్టణంలో సీపీఐ, దళిత చైతన్య వేదిక ఆధ్వర్యంలో దళిత ప్రజా సంఘాల నాయకులు జస్టిస్ గవాయ్ పై దాడికి యత్నించిన సంఘటనను వ్యతిరేకిస్తూ రాజోలు తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ జిల్లా కార్యదర్శి దేవ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ జస్టిస్ గవాయ్ పై దాడికి యత్నించడం ప్రజాస్వామ్య విలువలకు, న్యాయప్రస్థానానికి, రాజ్యాంగ స్ఫూర్తికి తిలోదాకాలు ఇవ్వడమేనన్నారు. కేంద్ర ప్రభుత్వ మద్దత్తు దారులలతో సనాతన ధర్మం పేరుతో సీజేఐ గవాయ్ పై దాడికి యత్నించడం జరిగిందని నాయకులు తీవ్రస్థాయిలో నినాదాలు చేశారు. సీజేఐపై దాడికి యత్నించిన వ్యక్తిపై దేశద్రోహం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని నాయకులు మాట్లాడారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయ ఇంచార్జ్ కుమారికి మెమోరాండం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు దీపాటి శివప్రసాద్, బత్తుల మురళీకృష్ణ, కొల్లాబత్తుల సతీష్, చిలకపాటి శ్రీధర్ కలిగితి పళ్ళం రాజు, చింతా శ్రీనివాస్, అడ్వకేట్స్ జాలెం భాస్కరరావు, గొల్లమందల స్టాలిన్, కోరుకొండ రాజా,బత్తుల సరస్వతీరావు, తెన్నేటి త్రీమూర్తులు, గోగి మోహన్, ఉండ్రు జాన్, మెడబల శ్యాం శేఖర్, సోడదాసు మంగేశ్వరరావు, బత్తుల జనార్ధనరావు, నల్లి శ్రీను,పుల్లెళ్ళ ఆనంద్, బత్తుల శ్రీనివాస్, కాకర విశ్వనాధం, చింతా ప్రసాద్ , జిల్లెళ్ళ శ్రీను, చింతా మధు తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ పెరిగిన బంగారం ధర




**హైదరాబాద్:** బంగారం ధర మళ్లీ పెరిగింది. మంగళవారం హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం రూ.1,23,850కి చేరుకుంది. 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ.1,11,500గా ఉంది. వెండి కిలో రూ.1,54,350కి చేరింది. సోమవారం హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,23,460 ఉండగా.. మంగళవారం మరో రూ.390 పెరిగింది. కిలో వెండి ధర రూ.1,54,200 ఉండగా.. తాజాగా మరో రూ.150 పెరిగి రూ.1,54,350కి చేరింది. అమెరికా షట్‌డౌన్ కొనసాగడం, ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్లను ఈ ఏడాదిలో మరింత తగ్గిస్తుందనే అంచనాల నేపథ్యంలో ఇన్వెస్టర్ల తమ నిధులను బంగారం, వెండిపైకి మళ్లించడం ఈ పరిస్థితికి కారణమని అనలిస్టులు చెబుతున్నారు.

# పోలీసుల నిర్బంధంలో బీసీవై పార్టీ అధ్యక్షుడు రామచంద్రయాదవ్



**రాజమహేంద్రవరం, అక్టోబర్ 7(తెలుగురాష్ట్రం ప్రతినిధి):**



బీసీవై పార్టీ అధినేత రామచంద్ర యాదవను తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం హెూటల్ షెల్టాన్లో పోలీసులు నిర్బంధించారు. వివరాల్లోకి వెళితే... అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద రాజయ్యపేటలో బల్క్ డ్రగ్ పార్క్ ను వ్యతిరే కిస్తున్న బాధితులకు అండగా నిరసనకు పిలుపు నిచ్చిన బీసీవై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ ఆదివారం నక్కపల్లి బయలుదేరి వెళ్తూ మార్గం మధ్యలో రాజమహేంద్రవరం చేరుకుని హెరీటల్ షెల్టన్ లో బస చేశారు. తిరిగి నక్కపల్లి బయలు దేరుతున్న సమయంలో జిల్లా పోలీసులు షెల్టనకు చేరుకుని నోటీసు జారీ చేశారు. ఎటువంటి అనుమతులు లేకుండా నక్కపల్లి వెళ్లడానికి వీలులేదని పోలీసులు సూచించారు. దీంతో పోలీసులకు, రామచంద్రయాదవ్ వ్యక్తిగత సెక్యూరిటీ సిబ్బందికి మధ్య వాగ్వాదం జరిగింది. గదిలోంచి బయటకు వచ్చిన రామచంద్రయాదవ్ ను పోలీసులు అడ్డుకోవడంతో ఆయన పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కరేడు, ఉదయగిరిలలో ఇదే విధంగా పోలీసులను అడ్డం పెట్టుకుని బాధితులను అణిచివేశారన్నారు. రాష్ట్రానికి పరి శ్రమలు తీసుకురావాలంటే లక్షలాది ఎకరాల బీడు భూములు ఉన్నాయని, వ్యవసాయ భూములు, తీర ప్రాంతాల భూములు పరిశ్రమలకు తీసుకోవాలంటే బీసీవై పార్టీ ఊరుకోదని స్పష్టం చేశారు. నక్కపల్లిలో జరుగుతున్న దానిని స్థానికులు అడ్డుకుంటుంటే వారికి అడంగా నిలిచేందుకు తాము వెళ్తుంటే దారుణంగా నిర్బంధం విధించడం అన్యాయమన్నారు. జరిగిన సంఘటనపై అవసరమైతే కేంద్రప్రభుత్వంతో మాట్లాడ తానని యాదవ్ అన్నారు. వారం రోజుల్లో హైకోర్టులో అనుమతి తీసుకుని రాజయ్యపేట గ్రామం వెళ్తానని చెప్పారు. అనంతరం ఆయన రాజమహేంద్రవరం నుంచి వెనుదిరిగారు.

తెలుగురాష్ట్రం దినపత్రిక

SPORTS NEWS

https://epaper.teluguraastram.com



# రో- కోను వన్డే వరల్డ్ కప్‌లో ఆడించకపోతే అది పెద్ద తప్పిదమే

## టీమ్ఇండియా మాజీ క్రికెటర్

టీమ్ఇండియా స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లిని.. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ వన్డే వరల్డ్ కప్ 2027లో ఆడించాలి. లేకపోతే అది పెద్ద తప్పిదమే అవుతుందని టీమ్ఇండియా మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ అభిప్రాయపడ్డాడు. అలాగే గౌతమ్ గంభీర్ కోచ్‌గా వచ్చినప్పటి నుంచే జట్టుకు సీనియర్ ఆటగాళ్లు దూరమవుతున్నారన్నాడు. తన నిర్ణయాలకు అడ్డు లేకుండా ఉండటం కోసమే గౌతమ్ గంభీర్.. అశ్విన్, రోహిత్, విరాట్‌ను జట్టులో లేకుండా చేశాడని మనోజ్ తివారీ సంచలన ఆరోపణలు చేశాడు.



గత సంవత్సరం భారత్, ఆస్ట్రేలియా పర్యటన మధ్యలోనే రవిచంద్రన్ అశ్విన్ అంతర్జాతీయ క్రికెట్‌కు తన రిటైర్మెంట్ ప్రకటించాడు. అలాగే రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి.. మే 2025లో ఒకరి తర్వాత మరొకరు కొన్ని రోజుల వ్యవధిలో టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికారు. వీరిద్దరూ ఇంతకుముందే టీ20లకు రిటైర్మెంట్ ఇచ్చారు. ప్రస్తుతం వన్డే క్రికెట్‌లో మాత్రమే కొనసాగుతున్నారు.

'ఒకవేళ జట్టులో సీనియర్ ఆటగాళ్లైన అశ్విన్, రోహిత్, విరాట్ కోహ్లి ఉంటే.. కోచ్‌గా గౌతమ్ గంభీర్ తీసుకున్న ఏదైనా నిర్ణయాన్ని తమకు నచ్చకుంటే వారు ప్రశ్నించే అవకాశం ఉంది. వారు లేకుంటే ఈ సమస్యే రాదుగా. గౌతమ్ గంభీర్ హెడ్‌కోచ్‌గా వచ్చినప్పటినుంచి చాలా వివాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇది భారత క్రికెట్‌కు అంత మంచిది కాదు. గంభీర్ కోచ్‌గా వచ్చిన తర్వాతే అశ్విన్, రోహిత్, విరాట్ తమ రిటైర్మెంట్లు ప్రకటించారు. ఊహించనివిధంగా పలువురు ఆటగాళ్లు స్క్వాడ్‌లోకి, తర్వాత నేరుగా తుది జట్టులోకి వస్తున్నారు' అని మనోజ్ తివారీ ఆరోపించాడు.

'రోహిత్, విరాట్ కోహ్లి జట్టు కోసం ఎంతో చేశారు. కానీ ప్రస్తుతం వారిని ఒత్తిడికి గురి చేస్తున్నారు. ఒకవేళ వారిద్దరినీ వన్డే వరల్డ్ కప్ 2027లో కోచ్ గౌతమ్ గంభీర్ ఆడించకుంటే.. అది పెద్ద తప్పిదమే అవుతుంది. తమ గౌరవానికి భంగం కలుగుతోందని భావిస్తే రోహిత్, విరాట్.. డ్రెస్సింగ్ రూంలో ఉండటానికి ఇష్టపడరు. బహుశా వారు రిటైర్ కావొచ్చు. కానీ అలా జరగొద్దని, వారు ఇంకా ఆడాలని నేను కోరుకుంటున్నా. గౌతమ్ గంభీర్ కూడా ఈ విషయంలో వెనకడుగు వేస్తాడు. ఎందుకంటే వైట్ బాల్ క్రికెట్‌లో రో–కో అద్భుతమైన ఆటగాళ్లు' అని మనోజ్ తివారీ విశ్లేషించాడు.

# ఆస్ట్రేలియా స్క్వాడ్ ప్రకటన.. కెప్టెన్ మిచ్ మార్ష్



టీమ్ఇండియా అక్టోబర్ 19 నుంచి ఆస్ట్రేలియాలో పర్యటించనుంది. ఇందులోభాగంగా ఇరు జట్లు మూడు వన్డేలు, అయిదు టీ20లు ఆడనున్నాయి. టీ20 మ్యాచ్‌లు అక్టోబర్ 29 నుంచి ప్రారంభం కానున్నాయి. దీనికి సంబంధించి టీమ్ఇండియా స్క్వాడ్‌ను ఇదివరకే బీసీసీఐ ప్రకటించింది. తాజాగా తమ వన్డే, టీ20 స్క్వాడ్‌ను క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించింది.

టీమ్ఇండియా వన్డే కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్..

వన్డే జట్టు: మిచ్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బ్రాట్‌లెట్, అలెక్స్ కేరీ, కూపర్ కానెల్లీ, బెన్ ద్వార్షుయిస్, నాథన్ ఎల్లిస్, కామెరూన్ గ్రీన్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మిచెల్ ఓవెన్, మాథ్యూ రెన్‌షా, మ్యాట్ షార్ట్, మిచెల్ స్టార్క్, ఆడమ్ జంపా

**టీ 20 జట్టు:** మిచ్ మార్ష్ (కెప్టెన్), సీన్ అబోట్, జేవియర్ బ్రాట్‌లెట్, టిమ్ డేవిడ్, బెన్ ద్వార్షుయిస్, నాథన్ ఎల్లిస్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మాథ్యూ కుహ్నెమాన్, మిచెల్ ఓవెన్, మ్యాట్ షార్ట్, మార్కస్ స్టాయినిస్, ఆడం జంపా గాయం వల్ల పాట్‌కమిన్స్ ఈ సిరీస్‌లో ఆడటం లేదు. ఇటీవల నెట్స్‌లో గాయపడిన మ్యాక్స్‌వెల్ కూడా అందుబాటులో లేడు. అతడు బిగ్ బాష్ లీగ్‌తో పునరాగమనం చేసే అవకాశం ఉంది. అలాగే ఆస్ట్రేలియా వరల్డ్‌కప్ 2023 నెగ్గడంలో కీలకపాత్ర పోషించిన లబుషేన్‌ను జట్టు నుంచి తప్పించారు. అతడు ఫామ్‌లో లేకపోవడమే దీనికి కారణం.

# శ్రేయస్ అయ్యర్ విషయంలో సంతోషంగా ఉన్నా: హర్భజన్ సింగ్

టీమ్ఇండియా అక్టోబర్ 19 నుంచి ఆస్ట్రేలియాలో పర్యటించనుంది. అందులో భాగంగా ఆసీస్‌తో మూడు వన్డేలు, అయిదు టీ20లు ఆడనుంది. దీనికి సంబంధించి ఇటీవలే బీసీసీఐ.. స్క్వాడ్‌ను ప్రకటించింది. రోహిత్ శర్మను వన్డే కెప్టెన్‌గా తప్పించిన సెలక్టర్లు, శుభ్‌మన్ గిల్‌ను నూతన సారథిగా నియమించారు. అలాగే శ్రేయస్ అయ్యర్‌కు వన్డే జట్టులో చోటు కల్పించడంతోపాటు ఏకంగా వైస్ కెప్టెన్‌ను చేశారు. ఈ నిర్ణయాన్ని టీమ్ఇండియా మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ స్వాగతించాడు. నిలకడగా రాణించే ఆటగాళ్లలో శ్రేయస్ అయ్యర్ ఒకరు. కానీ.. చాలా అరుదుగా ప్రతిఫలం పొందుతాడని హర్భజన్ పేర్కొన్నాడు.

నాన్ కెప్టెన్ రోహిత్...



మునుపటి 'హిట్ మ్యాన్'ని చూపిస్తాడా?

'శ్రేయస్ అయ్యర్ విషయంలో నేను సంతోషంగా ఉన్నాను. అత్యంత అరుదుగా క్రెడిట్ పొందే వాళ్లలో అతడు ఒకడు. నిజానికి టీమ్ఇండియా వన్డే జట్టులో ఆడేందుకు అతడికి పూర్తి అర్హత ఉంది. స్వదేశంలో జరిగిన గత వరల్డ్ కప్‌లో అతడు వరుస సెంచరీలతో ఆకట్టుకున్నాడు. అయ్యర్ ప్రభావవంతమైన ఆటగాడు. అతడు ఫామ్‌లో ఉన్నప్పుడు జట్టులోని ఇతర ఆటగాళ్ల పని తేలిక చేస్తాడు. తిరిగి టీమ్‌లోకి కేవలం సభ్యుడిగానే కాకుండా.. వైస్ కెప్టెన్‌గా పునరాగమనం చేస్తున్నందుకు నేను ఎంతో సంతోషంగా ఉన్నా. అతడు శుభ్‌మన్ గిల్‌తో కలిసి టీమ్ఇండియాను ఎలా ముందుకు తీసుకువెళతాడో చూసేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తున్నా' అని హర్భజన్ సింగ్ వివరించాడు. అయ్యర్ ఇప్పటి వరకు టీమ్ఇండియా తరఫున 70 వన్డేల్లో 2,845 పరుగులు సాధించాడు. ఇందులో 5 సెంచరీలు, 22 హాఫ్ సెంచరీలున్నాయి. 128ది ఈ ఫార్మాట్లో అతడికి అత్యధిక వ్యక్తిగత స్కోర్. అలాగే 14 టెస్ట్ మ్యాచుల్లో 811 పరుగులు చేశాడు. ఇందులో 1 సెంచరీ, 5 హాఫ్ సెంచరీలున్నాయి. 51 టీ20ల్లో 1,104 పరుగులు చేశాడు. ఇందులో 8 హాఫ్ సెంచరీలున్నాయి. ఈ ఫార్మాట్లో 74ది అత్యధిక వ్యక్తిగత స్కోర్.

# రోహిత్ అందుకు సిద్ధంగా ఉండాలి



వచ్చే వన్డే ప్రపంచకప్ (2027)కు తాను అందుబాటులో ఉంటాడా లేదా అన్నది రోహిత్ చెప్పలేకపోతే అతడు మరింత చేదు వార్తను వినాల్సి ఉంటుందని క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ అన్నాడు. అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ.. రోహిత్‌ను వన్డే కెప్టెన్సీ నుంచి తప్పించి శుభ్‌మన్ గిల్‌కు బాధ్యతలు అప్పగించిన సంగతి తెలిసిందే. 2027 ప్రపంచకప్‌నకు అందుబాటులో ఉండడంపై రోహిత్ ఇంకా తేల్చుకోలేదని జట్టును ప్రకటించాక వెల్లడైంది. ఈ నేపథ్యంలో గావస్కర్ మాట్లాడుతూ.. "రెండేళ్ల తర్వాత జరిగే ప్రపంచకప్‌నకు రోహిత్ సిద్ధంగా ఉంటాడో లేదో తెలియదు. ఇప్పుడు అతడు వన్డేల్లో మాత్రమే ఆడుతున్నాడు. ప్రస్తుతం భారత్ పెద్దగా వన్డేలు ఆడట్లేదు. ద్వైపాక్షిక సిరీస్‌ల్లో టెస్టులు, టీ20లు మాత్రమే ఉంటున్నాయి. రోహిత్ ఏడాదిలో 5–7 వన్డే మ్యాచ్‌లు మాత్రమే ఆడితే ప్రపంచకప్ లాంటి పెద్ద టోర్నీకి అవసరమయ్యేంత ప్రాక్టీస్ అతడికి లభించదు. జట్టులో అతడి స్థానం నిశ్చయం కాని నేపథ్యంలో శుభ్‌మన్ గిల్‌కు బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించారు. వచ్చే రెండేళ్లు ఆడడానికి సిద్ధంగా ఉన్నది లేనిది చెప్పలేకపోతే రోహిత్ మరింత చేదు వార్త కోసం సిద్ధంగా ఉండాలి" అని చెప్పాడు.

యువ కెప్టెన్ అవసరం: కెప్టెన్‌గా భారత జట్టుకు రోహిత్ ఎంతో చేశాడని, ఇప్పుడు యువ సారథి అవసరమని గాసవ్కర్ అన్నాడు. "కెప్టెన్‌గా రోహిత్ ఛాంపియన్స్ ట్రోఫీ, టీ20 ప్రపంచకప్పులను అందించాడు. కానీ గిల్‌ను వన్డే కెప్టెన్‌ను చేయాలన్న నిర్ణయాన్ని రోహిత్ కూడా అంగీకరించాడు. ఎందుకంటే వచ్చే రెండేళ్ల గురించి ఆలోచించాలంటే యువ కెప్టెన్‌ను సిద్ధం చేయడం అవసరం. సెలక్షన్ కమిటీ ఇలాగే ఆలోచించింది" అని వివరించాడు.

అసలు కారణమదేనా..!: మూడు ఫార్మాట్లలో ముగ్గురు కెప్టెన్లు ఉండడం ఆచరణ సాధ్యం కాదని జట్టును ప్రకటించినప్పుడు చీఫ్‌సెలక్టర్ అగార్కర్ చెప్పాడు. అయితే రోహిత్ తనదైన పద్ధతిలో జట్టును నడిపించడాన్ని సెలక్టర్లు కోరుకోవట్లేదని, అలా చేస్తే జట్టు సంస్కృతిపై ప్రతికూల ప్రభావం పడుతుందని భావించారని బీసీసీఐ వర్గాలు తాజాగా పేర్కొన్నాయి. "రోహిత్ లాంటి స్థాయి ఆటగాడు కెప్టెన్‌గా ఉంటే.. డ్రెస్సింగ్‌రూమ్ తాను కోరుకున్నట్లుగా ఉంచడానికి ప్రయత్నిస్తాడు. కానీ ఇప్పుడు రోహిత్ వన్డేల్లో మాత్రమే ఆడుతున్న నేపథ్యంలో.. అతడి చర్యలు జట్టు సంస్కృతిని దెబ్బతీసే ఆస్కారముంది" అని ఓ బీసీసీఐ అధికారి చెప్పాడు. చీఫ్ కోచ్‌గా గంభీర్ ఆరు నెలలు తెరవెనుకే ఉన్నాడని, న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్‌లో ఓటమి తర్వాతే జట్టు వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం మొదలెట్టాడని తెలిపాడు.

# అగ్రస్థానంలోనే మంధాన



%అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) తాజా మహిళల వన్డే ర్యాంకింగ్స్‌లో భారత బ్యాటర్ స్మృతి మంధాన అదరగొడుతోంది. ఐసిసి మంగళవారం ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో మంధాన 791 పాయింట్లలో మరోసారి టాప్‌లో నిలువగా.. న్యూజిలాండ్‌పై విధ్వంసక శతకం బాదిన తంజిమ్ బ్రిస్త్(దక్షిణాఫ్రికా) టాప్–5లోకి దూసుకొచ్చింది. ఇండోర్ స్టేడియంలో రికార్డు శతకంతో సఫారీ జట్టును గెలిపించిన బ్రిస్త్ 706 రేటింగ్ పాయింట్లతో ర్యాంకింగ్స్‌లో నాలుగో స్థానం సొంతం చేసుకుంది. వన్డే ప్రపంచ కప్ ముందు ఆస్ట్రేలియాపై రెండు శతకాలతో మెరిసిన టీమిండియా వైస్ కెప్టెన్ వన్డే ప్రపంచకప్‌లో నిరాశపరిచినా.. ర్యాంకింగ్స్‌లో పెద్దగా మార్పు చోటు చేసుకోలేదు. ఇంగ్లండ్ సారథి నాట్ సీవర్ బ్రంట్(731) రెండో ర్యాంక్ సాధించగా.. ఆసీస్ స్టార్ బ్యాటర్ బేత్ మూనీ 713 రేటింగ్ పాయింట్లతో మూడో స్థానంలో ఉన్నారు.. ఆస్ట్రేలియాకే చెందిన అష్ గార్డ్‌నర్ 697 రేటింగ్ పాయింట్లతో ఐదో ర్యాంక్‌లో నిలిచింది. టీమిండియా కెప్టెన్ హర్మన్‌ప్రీత్(612), దీప్తి శర్మ(610పాయింట్లు) 16, 17వ స్థానాల్లో నిలిచారు. ఇక బౌలర్ల జాబితాలో టాప్‌లో ఎక్లేస్టోన్(ఇంగ్లండ్) 792రేటింగ్ పాయింట్లతో టాప్‌లో నిలువగా.. ఆస్ట్రేలియాకు చెందిన గార్డ్నర్(692), స్కట్(666), కిమ్ గ్రాత్(663) వరుసగా టాప్–5లో చోటు దక్కించుకున్నారు. దీప్తి శర్మ(640) 6వ స్థానంలో నిలించి టాప్–10 బౌలర్ల జాబితాలో చోటు దక్కించుకొంది. దీప్తి శర్మ ఆల్‌రౌండర్ల జాబితాలోనూ 390పాయింట్లతో 4వ స్థానంలో నిలిచింది.

# భారత్ ఖాతాలో మరో గెలుపు

## బిడబ్ల్యుఎఫ్ జూనియర్ ఛాంపియన్‌షిప్

న్యూఢిల్లీ: బిడబ్ల్యుఎఫ్ ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్‌లో భారతజట్టు వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసుకుంది. మంగళవారం జరిగిన గ్రూప్–హెచ్ రెండో లీగ్ మ్యాచ్‌లో భారతజట్టు శ్రీలంకను చిత్తుచేసింది. ఇక గ్రూప్–ఎఫ్‌లో ఫిలిప్పీన్స్ జట్టు ఏకంగా హాంకాంగ్‌ను ఓడించి సంచలనాన్ని నమోదు చేసింది. ఇతర గ్రూపుల్లో డిఫెండింగ్ ఛాంపియన్ చైనా, కొరియా జట్లు వరుసగా రెండో గ్రూప్ లీగ్ మ్యాచ్‌లోనూ గెలిచి నాకౌట్‌కు చేరాయి. మంగళవారం జరిగిన గ్రూప్–హెచ్‌ల డబుల్స్‌లో భారతజట్టు 45–27, 45–21తో శ్రీలంకను చిత్తుచేయగా.. ఫిలిప్పీన్స్ 42–45, 45–28, 45–43తో హాంకాంగ్‌కు చెక్‌పెట్టింది. ఇక గ్రూప్–డిలో చైనా 45–22, 45–19తో ఇంగ్లండ్‌పై, గ్రూప్–జిలో దక్షిణ కొరియా జట్టు 45–5, 45–17తో బూటాన్‌ను ఓడించి ప్రి క్వార్టర్స్‌కు చేరాయి.



CINIMA NEWS
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

### శింబూ సినిమాకి టైటిల్ ఫిక్స్ ..

# ఇది ఆ కథ కాదట!

కోలీవుడ్లో శింబూకి మంచి క్రేజ్ ఉంది. ఎందుకంటే ఆయన ఎంచుకునే కథలు .. పాత్రలు చాలా డిఫరెంట్ గా ఉంటాయి. అలాంటి శింబూ కథానాయకుడిగా వెట్రి మారన్ ఒక సినిమా చేయనున్నాడనే విషయం బయటికి రాగానే, అందరిలో ఆసక్తి మొదలైంది. ఎందుకంటే దర్శకుడిగా వెట్రిమారన్ స్టైల్ పూర్తి భిన్నంగా ఉంటుంది. సహజత్వానికి ఆయన ఎక్కువగా ప్రాధాన్యతను ఇస్తూ ఉంటాడు. గతంలో హీరో సూర్యతో కలిసి వెట్రి మారన్ ఒక సినిమా చేయవలసి ఉంది. కొన్ని కారణాల వలన ఆ ప్రాజెక్టు మధ్యలోనే ఆగిపోయింది. అదే కథను శింబూతో చేస్తున్నాడనే టాక్ మొదలైంది. అయితే వెట్రి మారన్ తాను తాయారు చేసుకున్న కథను బట్టే ఆర్టిస్టులను ఎంపిక చేసుంటాడు. కాంబినేషన్ ను బట్టి కథ రెడీ చేయడం ఆయనకి అలవాటు లేని పని. అందువలన ఆయన సూర్యకి చెప్పింది ఈ కథ కాదు అనే క్లారిటీ వస్తూనే ఉంది. శింబూతో ఆయన చేస్తున్న సినిమాకి 'అరసన్' అనే పేరు పెట్టారు. తాజాగా టైటిల్ పోస్టర్ ను కూడా రిలీజ్ చేశారు. ఒక సైకిల్ దగ్గర శింబూ పట్టా కత్తి పట్టుకుని నిలబడటం ఈ పోస్టర్ లో కనిపిస్తోంది. యాక్షన్ .. ఎమోషన్ నేపథ్యంలో ఈ కథ సాగనున్నట్టుగా చెబుతున్నారు. తెలుగులోనూ ఈ సినిమాను విడుదల చేయాలనే ఆలోచనలో ఉన్నారు. ఈ సినిమాను గురించిన పూర్తి వివరాలు త్వరలో తెలియనున్నాయి.




# అక్కడకు వెళితే నాకు చాలా ప్రశాంతంగా ఉంటుంది: సమంత

స్టార్ హీరోయిన్ సమంత తన అభిమానులకు ఓ శుభవార్త అందించారు. అనారోగ్యం కారణంగా కొంతకాలం సినిమాలకు దూరంగా ఉన్న ఆమె, తన తదుపరి తెలుగు ప్రాజెక్ట్పై స్పష్టతనిచ్చారు. సోషల్ మీడియా వేదికగా అభిమానులతో ముచ్చటించిన సందర్భంగా, తన కొత్త చిత్రం “మా ఇంటి బంగారం” షఉటింగ్ ఈ నెలలోనే ప్రారంభం కానుందని అధికారికంగా వెల్లడించారు. ఈ ప్రకటనతో సమంత రీఎంట్రీ కోసం ఎదురుచూస్తున్న అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఎప్పుడూ చురుగ్గా ఉండే సమంత, తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో తన ఫాలోవర్లతో సరదాగా మాట్లాడారు. ఈ సందర్భంగా అభిమానులు అడిగిన పలు ప్రశ్నలకు ఓపిగ్గా సమాధానమిచ్చారు. ఓ అభిమాని “మీ తదుపరి తెలుగు సినిమా ఏంటి?” అని ప్రశ్నించగా, ఆమె “మా ఇంటి బంగారం” అని తెలిపి, చిత్రీకరణ కూడా అక్టోబర్‌లోనే మొదలవుతుందని స్పష్టం చేశారు. దీంతో ఆమె మళ్లీ వెండితెరపై సందడి చేయబోతున్నారని తెలిసి ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. ఇదే సెషన్‌లో, మరో అభిమాని “మీ జీవితాన్ని మార్చేసిన కొటేషన్ ఏది?” అని అడగ్గా, సమంత ఆసక్తికరమైన సమాధానమిచ్చారు. “మనల్ని ఇబ్బంది పెట్టే ప్రతి విషయం మనకు పాఠాలు నేర్పిస్తుంది. అలాంటి వాటి నుండి ఏదో ఒకటి నేర్చుకోవడం చాలా ముఖ్యం” అని తాను నమ్ముతానని తెలిపారు. ఈ మాటలు ఆమె వ్యక్తిగత జీవితంలో ఎదుర్కొన్న సవాళ్లను అధిగమించిన తీరుకు అద్దం పడుతున్నాయని పలువురు కామెంట్ చేస్తున్నారు. అలాగే, “మీకు ఈశా ఫౌండేషన్ అంటే ఎందుకంత ఇష్టం?” అనే ప్రశ్నకు బదులిస్తూ, “అది నాకు రెండో ఇల్లు లాంటిది. అక్కడికి వెళ్తే చాలా ప్రశాంతంగా ఉంటుంది” అని తన అనుబంధాన్ని పంచుకున్నారు. మొత్తానికి, ఆరోగ్య సమస్యల నుంచి కోలుకుని తిరిగి పూర్తి ఉత్సాహంతో కనిపిస్తున్న సమంత, త్వరలోనే 'మా ఇంటి బంగారం' సినిమాతో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమవుతున్నారు.



# అందాన్ని తప్పించుకుని తిరుగుతున్న అదృష్టం!

**'మజ్ను'తో ఎంట్రీ ఇచ్చిన బ్యూటీ**
**ప్రత్యేకమైన ఆకర్షణగా నిలిచిన కళ్లు**
**కుర్రకారు వైపు నుంచి ఫుల్ క్రేజ్**
**పెద్ద సినిమాలతోను దక్కని ఫలితం**
**వెనకబడిపోయిన సుందరి**

ఇప్పుడంటే రాన్రాను తెరపై కథానాయికలకు చోటు లేకుండా పోతోందిగానీ, ఒకప్పుడు ముగ్గురేసి హీరోయిన్స్ సందడి చేసిన సినిమాలు ఉన్నాయి. ఆ ముగ్గురి వైపు నుంచి చూపించలేని గ్లామర్ ను కొసరు వేయడానికి ఓ ఐటమ్ గాళ్ కావలసి వచ్చేది. ఎందుకంటే సినిమాకి కథాకథనాలు ఎంత అవసరమో, గ్లామర్ కూడా అంతే అవసరమని భావించేవారు. వాళ్ల అభిప్రాయం సరైనదేనని మాస్ ఆడియన్స్ నిరూపించేవారు. అయితే ఆ మధ్య కాలంలో ఓ అందాల హీరోయిన్ తెరపై తెల్ల కలువలా విరిసింది. విశాలమైన కళ్లతో .. విరుగుడు లేని చూపులతో కుర్రకారు ప్రేక్షకులకు కునుకు లేకుండా చేసింది. చక్కని కనుముక్కుతీరుతో వెండితెరకు వెలుగు తీసుకొచ్చిన బ్యూటీగా ఆమెను గురించి చెప్పుకున్నారు. ఆ సుందరి పేరే అనూ ఇమ్మాన్యుయేల్. అనూ లోని ప్రత్యేకమైన ఆకర్షణ ఆమెకి వరుస అవకాశాలు దక్కేలా చేశాయి. దాంతో ఈ బ్యూటీ ఒక రేంజ్ లో దూసుకెళ్లడం ఖాయమని అంతా అనుకున్నారు. నాని 'మజ్ను'తో ఎంట్రీ ఇచ్చిన ఈ సుందరి, 'అజ్ఞాతవాసి' .. 'నా పేరు సూర్య' సినిమాలతో టాప్ హీరోయిన్ కేటగిరీలోకి వెళ్లిపోతుందని అభిమానులు అనుకున్నారు. కానీ ఆ సినిమాలు మాత్రమే కాదు, ఆ తరువాత చేసినవి కూడా సరిగ్గా ఆడలేదు. ఇప్పుడు కొత్త ప్రాజెక్టులకు సంబంధించి ఈ కోల కళ్ల భామ పేరు ఎక్కడా వినిపించడం లేదు. అదృష్టం ఎదురుపడితే అమ్మడు తప్పుకుపోయిందా? లేదంటే అదృష్టమే తప్పించుకుని పోయిందా? అనేదే అభిమానులకు అర్థం కానీ ప్రశ్నగా మిగిలిపోయింది.



# మిత్రమండలి ట్రైలర్ విడుదల

బి.వి. వర్క్స్ సమర్పణలో సప్త అశ్వ మీడియా వర్క్స్, వైరా ఎంటర్టైన్మెంట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'మిత్ర మండలి'. తాజాగా మంగళవారం ఈ చిత్రం నుండి ట్రైలర్ విడుదలైంది. నూతన దర్శకుడు విజయేందర్ ఎస్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో ప్రియదర్శి, నిహారిక ఎన్.ఎం విష్ణు ఓరు, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. కళ్యాణ్ మంతిన, భాను ప్రతాప, డా. విజయేందర్ రెడ్డి తీగల నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సహ నిర్మాతగా సోమరాజు పెన్మెత్స వ్యవహరిస్తున్నారు. అక్టోబర్ 16న ఈ చిత్రం విడుదల కానుంది.




# శిల్పా శెట్టి ఇంటికి పోలీసులు...

**నాలుగున్నర గంటల పాటు విచారణ!**
**రూ. 60 కోట్ల మోసం కేసులో నటి శిల్పా శెట్టి విచారణ**
**భర్త రాజ్ కుంద్రాను ఇప్పటికే విచారించిన ఆర్థిక నేరాల విభాగం**
**వ్యాపారవేత్త దీపక్ కొఠారీ ఫిర్యాదుతో కేసు నమోదు**

బాలీవుడ్ నటి శిల్పా శెట్టి రూ. 60 కోట్ల మోసం కేసులో చిక్కుకున్నారు. ఈ కేసుకు సంబంధించి ముంబై పోలీసుల ఆర్థిక నేరాల విభాగం (EOW) అధికారులు ఆమెను సుదీర్ఘంగా విచారించారు. ఆమె నివాసానికే వెళ్లిన పోలీస్ బృందం, దాదాపు నాలుగున్నర గంటల పాటు శిల్పా శెట్టిని ప్రశ్నించి ఆమె వాంగ్మూలాన్ని నమోదు చేసుకుంది. వ్యాపారవేత్త దీపక్ కొఠారీ చేసిన ఫిర్యాదు మేరకు ఈ కేసు విచారణ జరుగుతోంది. 2015 నుంచి 2023 మధ్య కాలంలో వ్యాపార విస్తరణ పేరుతో శిల్పా శెట్టి, ఆమె భర్త రాజ్ కుంద్రా తన వద్ద నుంచి రూ. 60 కోట్లకు పైగా తీసుకుని, ఆ డబ్బును వ్యక్తిగత ఖర్చుల కోసం వాడుకుని మోసం చేశారని కొఠారీ తన ఫిర్యాదులో ఆరోపించారు. ఈ విచారణ సందర్భంగా, శిల్పా శెట్టి తన అడ్వర్టైజింగ్ కంపెనీకి చెందిన బ్యాంకు ఖాతా లావాదేవీల వివరాలను పోలీసులకు వెల్లడించినట్లు సమాచారం. దీనికి సంబంధించిన కీలకమైన పత్రాలను కూడా ఆమె అధికారులకు అందజేశారు. ప్రస్తుతం ఆ పత్రాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. ఇదే కేసులో గత సెప్టెంబర్ నెలలోనే శిల్పా శెట్టి భర్త రాజ్ కుంద్రాను కూడా ఈఓడబ్ల్యూ అధికారులు విచారించారు. అవసరమైతే అతడిని మరోసారి విచారణకు పిలుస్తామని అప్పట్లో పోలీసులు తెలిపారు. కాగా, తన విచారణలో రాజ్ కుంద్రా కీలక విషయాలు వెల్లడించినట్లు తెలిసింది.




మోసానికి గురైనట్లు చెబుతున్న మొత్తంలో కొంత భాగాన్ని నటీమణులు బిపాసా బసు, నేహా ధూపియాలకు ఫీజుల రూపంలో చెల్లించామని ఆయన పేర్కొన్నట్లు వార్తలు వచ్చాయి. పోలీసుల దర్యాప్తులో కంపెనీ ఖాతాల నుంచి శిల్పా శెట్టి, బిపాసా బసు, నేహా ధూపియా సహా నలుగురు నటీమణుల వ్యక్తిగత ఖాతాలకు, అలాగే బాలాజీ ఎంటర్టైన్మెంట్ సంస్థకు నిధులు బదిలీ అయినట్లు గుర్తించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో కేసు విచారణ మరింత ముమ్మరంగా కొనసాగుతోంది.

### అందమైన అమ్మాయికి సూపర్ పవర్స్ ..

# ఓటీటీకి 'కొత్త లోక'!

**మలయాళంలో 'లోక 1: చంద్ర'**
**తెలుగు ప్రేక్షకుల ముందుకు 'కొత్త లోక'**
**ఈ నెల 20వ తేదీ నుంచి స్ట్రీమింగ్**
**జియో హాట్ స్టార్ ద్వారా అందుబాటులోకి**

ఈ మధ్య కాలంలో మలయాళంలో వచ్చిన ఒక సినిమాను గురించి ఆడియన్స్ ఎక్కువగా మాట్లాడుకున్నారు. సోషల్ మీడియాలో చర్చించుకున్నారు. మలయాళంలో ఇంతవరకూ వచ్చిన లేడీ ఓరియెంటెడ్ సినిమాలను వసూళ్ల పరంగా ఈ సినిమా బీట్ చేసింది. కేవలం 30 కోట్లతో నిర్మించిన ఈ సినిమా, 300 కోట్ల వసూళ్లను రాబట్టడం అందరినీ ఆశ్చర్య పరిచింది. ఇన్నేసి విన్యాసాలు చేసిన ఆ సినిమా పేరే 'లోక 1:చంద్ర'. తెలుగులో 'కొత్త లోక 1: చంద్ర'గా సెట్ చేశారు. కల్యాణి ప్రియదర్శన్ ప్రధానమైన పాత్రను పోషించిన ఈ సినిమాకి డొమినిక్ అరుణ్ దర్శకత్వం వహించాడు. దుల్కర్ సల్మాన్ నిర్మించిన ఈ సినిమాలో, నెస్లెన్ .. శాండీ మాస్టర్ .. అరుణ్ కురియన్ .. చందూ ముఖ్యమైన పాత్రలను పోషించారు. ఆగస్టు 28వ తేదీన విడుదలైన ఈ సినిమా, సంచలన విజయాన్ని నమోదు చేసింది. అలాంటి ఈ సినిమా, ఈ నెల 20వ తేదీ నుంచి 'జియో హాట్ స్టార్'లో స్ట్రీమింగ్ కానుంది. కథలోకి వెళితే .. చంద్ర అనే యువతి బెంగుళూర్ లోని ఒక ఇంట్లో అద్దెకి ఉంటూ ఒక హోటల్లో జాబ్ చేస్తూ ఉంటుంది. ఆ ఇంటికి ఎదురుగుండా ఉన్న ఇంట్లో 'సన్నీ' ఉంటాడు. అతనికి చంద్ర ధోరణి ఇంట్రెస్టింగ్ గా అనిపిస్తుంది. అప్పటి నుంచి ఆమెను రహస్యంగా గమనించడం మొదలుపెడతాడు. ఆమె దగ్గర సూపర్ పవర్స్ ఉన్నాయనే విషయం అతనికి తెలుస్తుంది. అప్పుడు అతను ఏం చేస్తాడు? ఆ తరువాత జరిగేదేమిటి? అనేది కథ.



TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339